Published from Kadapa

ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



తాడిచర్లలో వైభవంగా 25 అడుగుల అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

లోపలి పేజీలో

కడప KADAPA | సంపుటి:01 Vol.No.01 | సంచిక:168 Issue No.168 | గురువారం Thursday | మే 15, 2025 15 May 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# రాష్ట్ర వృద్ధిరేటులో కీలక పాత్ర పోషించే పశుసంవర్ధక శాఖకు అత్యధిక ప్రాధాన్యం

**రాష్ట్ర జీఎస్డీపీలో 11.23 శాతం వాటా పశుసంవర్ధక శాఖదే**

**నేడు కోడిగుడ్ల ఉత్పత్తిలో మొదటి, మాంసం ఉత్పత్తిలో 5, పాల ఉత్పత్తిలో 7వ స్థానంలో ఉన్నాం**

**పాడి పరిశ్రమ ద్వారా పేదల జీవితాల్లో మార్పు వస్తుంది**

**గ్రామాల్లో డెయిరీ షెడ్లకు ప్రాపర్టీ టాక్స్ రద్దు చేస్తాం**

**పశుసంవర్ధక శాఖలో టెక్నాలజీతో మెరుగైన ఫలితాలు**

**నేనెప్పుడూ విద్యార్థిగానే ఉంటా... కొత్త విషయాలు నేర్చుకుంటా**

**రాబోయే రోజులన్నీ టెక్నాలజీవే...సమర్థత పెంపునకు టెక్నాలజీ అనుసరించాలి**

**కులవృత్తుల వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు**

**-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**విజయవాడలో జరిగిన పశు సంవర్ధక శాఖ - టెక్ AI 2.0 కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న సీఎం**

**పాడి రైతులు, గొర్రెల పెంపకం దారులతో మాట్లాడి వారి ఆదాయ, వ్యయాలను తెలుసుకున్న సీఎం**

**పాడి, ఫౌల్ట్రీ, జీవాల పెంపకంలో నూతన ఆవిష్కరణలు, ఎఐ వినియోగంపై చర్చించిన సీఎం**



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- పాడి పరిశ్రమ ద్వారా పేదల జీవితాల్లో మార్పు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉందని, టీడీపీ అధికారంలో ఉన్నప్పుడల్లా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. విజయవాడలో బుధవారం హోటల్ మురళీ ఫార్చ్యూన్‌లో జరిగిన పశు సంవర్ధక శాఖ - టెక్ AI 2.0 కాన్‌క్లేవ్‌లో సీఎం పాల్గొన్నారు. లైవ్ స్టాక్ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పేదరికాన్ని తగ్గించాలనే లక్ష్యంతో GFST(గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టయినబుల్ ట్రాన్స్ ఫర్మేషన్) సంస్థ ఈ వర్క్ షాపు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, ఇటువంటి సమావేశాలకు హాజరవుతూ కొత్త విషయాలను అందరూ నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ వృత్తుల వారితో ముచ్చటించారు. వారి ఆదాయ, వ్యయాలపై చర్చించారు. సుమారు మూడు గంటలకు పైగా సీఎం సమావేశంలో పాల్గొన్నారు. అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న ఏపీభారతదేశం ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో అగ్రగామి కాగా మన రాష్ట్రం అందులో వేగంగా పురోగతి సాధిస్తుండటం శుభ పరిణామం. గుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానం, మాంసం ఉత్పత్తిలో 5వ స్థానం, పాల ఉత్పత్తిలో 7వ స్థానంలో మన రాష్ట్రం ఉంది. లైవ్ స్టాక్‌లో 2014-15లో GSDP రూ.43,127 కోట్లు ఉండగా....2018-2019 నాటికి దానిని రూ.91,633 కోట్లకు పెంచాం.

మిగతా 2లో


# స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర' పరీక్ష విజయవంతం



భారతదేశం తన స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'భార్గవాస్త్ర' కౌంటర్ స్వార్మ్ డ్రోన్ సిస్టమ్‌ను విజయవంతంగా పరీక్షించింది. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (SDAL) డెవలప్ చేసిన తక్కువ ఖర్చుతో కూడిన ఈ భార్గవాస్త్ర డ్రోన్ సమూహ దాడులను తట్టుకునేందుకు రూపొందించబడింది. ముఖ్యంగా దక్షిణాసియాలో ఇటీవలి ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది చాలా కీలకమైనది. ఈ వ్యవస్థలోని మైక్రో రాకెట్లు గోపాల్‌పూర్‌లోని సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో అన్ని పరీక్షల్లో పాసై, లక్ష్యాలను సాధించాయి. మే 13న ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ (AAD) సీనియర్ అధికారుల సమక్షంలో గోపాల్‌పూర్‌లో మూడు పరీక్షలు నిర్వహించారు. రెండు పరీక్షల్లో ఒక్కో రాకెట్‌ను ప్రయోగించగా.. ఒక పరీక్షలో రెండు సెకన్ల వ్యవధిలో రెండు రాకెట్లను సాల్వో మోడ్‌లో ప్రయోగించారు. నాలుగు రాకెట్లు ఆశించిన విధంగా పనిచేసి, అవసరమైన ప్రయోగ పారామితులను సాధించాయి. ఇది డ్రోన్ దాడులను తిప్పికొట్టే అత్యాధునిక సాంకేతికతను రుజువు చేసింది.భార్గవాస్త్ర వ్యవస్థ 2.5 కి.మీ. దూరంలోని చిన్న డ్రోన్‌లను గుర్తించి, నాశనం చేయగల సామర్థ్యం కలిగి ఉంది.

మిగతా 2లో

## భూమికి డెడ్ లైన్...



**మరో 100 కోట్ల సంవత్సరాల్లో భూమిపై ఆక్సిజన్ మాయం జపాన్ పరిశోధకుల అధ్యయనం**

2

## ఓసీ బడ్డి కొట్టుదానా..?



దీని ఆడపడుచు పెద్ద డాన్ అంట..
మగరాయుడు కంటే ఎక్కువ అంట...
అది ఇది కలిసి ముసిగేసి కొడతారంటా...
దీని బ్రతుకే రోడ్డు మీద పడింది ..
కార్లలో షికార్లు చేసినంత ఈజీ అనుకుంటా ..
బడ్డి కొట్టు బజారు వేషాలు తెలియని వారు లేరు..
వీడికి వుండు పుట్టిన పాపం తెలియక పోయే..
ఆ కారు దీని సొంతం అయితే దీనిని అపలేమే మో కదా...
ఆ కోట గది డైరెక్షన్ ఇస్తే ఈ బడ్డి కొట్టుది చెస్తదా...
బెజ్జం పేట ఆడపడుచు కు తెలుసాఈ ...?
చెల్లి ముసుగులో ఉన్న చెలి వేషాలు తెలుసునా...
దీని బ్రతకు ఓ నటన...ఇంకెందుకే ఈ నటన...
బెజ్జం పేట బ్రతుకులు చూడతరమా...
ఏమిటీ బడ్డి కొట్టు వేషాలు.. ఎందుకీ డ్రామాలు....

పూర్తి వివరాలు వచ్చే సంచికలో



# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో త్రివిధ దళాధిపతులు సమావేశం

న్యూఢిల్లీ: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ సహా త్రివిధ దళాధిపతులు సమావేశం అయ్యారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను సైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి సమర్పించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, కట్టుదిట్టమైన చర్యలను ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ప్రశంసించారు.ఈ భేటీపై రాష్ట్రపతి భవన్ ట్వీట్ "రక్షణ దళాల అధిపతి జనరల్ అనిల్ చౌహాన్, సైన్యాధ్యక్షుడు జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళాల అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావికాదళాల అధిపతి అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారతదేశం యొక్క ప్రతిస్పందనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని రాష్ట్రపతి భవన్ తన ట్వీట్‌లో పేర్కొంది.

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్...

**శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ**

రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం.. హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ

2

# పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణ

**-ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు**

**-కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో మంత్రి నారా లోకేష్ సమావేశం**



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరిః కడపలో పండుగ వాతావరణంలో తెలుగు దేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలవురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ గారి దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహా నాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు.

మిగతా 2లో

## స్విమ్స్ లో మరింత ఉన్నతంగా వైద్య సేవలు - టిటిడి చైర్మెన్ బీ ఆర్ నాయుడు..!



లోపలి పేజీలో

## చార్ ధామ్ యాత్రలో మోసపోయిన సిక్కోలు వాసులు

ప్రజాభూమి పలాస:చార్ ధామ్ యాత్రకు వెళ్లిన శ్రీకాకుళం జిల్లా వాసులు ట్రావెల్స్ ఏజెన్సీ చేతిలో మోసపోయారు పలాస కు చెందిన పెంట రత్నాకర్ కుటుంబ సభ్యులు చార్ ధామ్ కు వెళ్లారు ముందుగా గంగోత్రిని సందర్శించారు అక్కడ నుంచి కేదార్ నాథ్కు హెలికాప్టర్లో వెళ్లడానికి ఒక్కొక్కరికి రూ. 15000 చొప్పున ట్రావెల్ ఏజెన్సీ కి చెల్లించారు



అయినప్పటికీ ఆ ఏజెన్సీ హెలికాప్టర్ సమకూర్చ కుండా తమను మోసం చేసిందని బాధితులు వాపోయారు

# సంపాదకీయం

## చదువుకున్నోడి కంటే..?




కొందరు దుండగులు నలుగురు వ్యక్తులను కిడ్నాప్ చేసి ఒక గదిలో ఉంచారు..ఆ గది నిండా ఆహార పదార్థాలు ఏర్పాటు చేశారు.బందీలుగా ఉన్నా కూడా తిండి ఉన్నందుకు సంతోషిస్తూ వాళ్లంతా బుర్రలకు పదును పెట్టడం ప్రారంభించారు. బందీల్లో ఒకరు ఆరితేరిన వ్యాపారి..అక్కడ ఉన్న ఆహార పదార్థాల విలువ ఎంతో లెక్క కట్టి ఖచ్చితంగా చెప్పాడు.విని అందరూ అతగాడిని అభినందించారు.ఆ వెంటనే అక్కడున్న డాక్టర్ స్పందిస్తూ ఆ ఆహార పదార్థాల్లో ఏవి ఎంతకాలం తినవచ్చు..నిల్వ అయ్యాక ఏవి ఎప్పుడు పాడవుతాయో చెప్పగా లెక్కల్లో నిపుణుడైన ఇంజనీర్ డాక్టర్ అంచనాల ప్రకారం మొత్తం ఆహారం అలా తమందరికీ ఎన్నాళ్ళ వరకూ వస్తుందో లెక్క కట్టాడు.దాంతో మిగిలిన వాళ్ళు ఆ డాక్టర్,ఇంజనీర్ల తెలివిని మెచ్చుకున్నారు...ఇప్పుడు బందీల్లో ఒకరైన లాయర్ వంతు..తన తెలివిని ప్రదర్శిస్తూ బయటపడ్డాక దుండగులకు ఏయే సెక్షన్ల కింద ఎంతమేర శిక్ష పడుతుందో వివరించారు వకీలు గారు.వారిలోనే ఉన్న రాజకీయ నాయకుడు మొత్తం ఆహార పదార్థాలు తన ఒక్కడికే దక్కితే అందరూ పోయినా తాను మాత్రం ఎక్కువ కాలం బ్రతికి ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నాడు..

ఇలా అందరూ ఎవరి తెలివి తేటలు వాళ్ళు ప్రదర్శిస్తూ పక్కన ఉన్నవాళ్ళ అభినందనలు అందుకుంటుంటే బందీల్లో ఉన్న చాకలి ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉన్నాడు.. అది చూసి మిగిలిన వారు అతగాడిని హేళన చేశారు. కాసేపు వాళ్ళ గోల విన్న ఆ చాకలి చివరగా తన మౌనాన్ని వదిలి...మీరంతా మీమీ తెలివి తేటలతో ఇక్కడున్న ఆహారప దార్థాల గురించి విశ్లేషణలు చేశారు.సంతోషం..నాకు అన్ని తెలివి తేటలు లేవు.అందుకే ఇక్కడి నుంచి తప్పించుకోవడం ఎలాగో చూసాను..అదిగో ఆపైన కొన్ని పెంకులు వదులుగా ఉన్నాయి..ఇక్కడున్న పెట్టెలు అన్నిటినీ వరసగా ఒకదాని మీద ఒకటి పెడితే నేను పైకి ఎక్కి పెంకులు తప్పించి బయటకు వెళ్లి అటు నుంచి తలుపుల తాళాలు బద్దలు కొట్టే మీ అందరినీ విడిపిస్తానుఅ న్నాడు..అతను చెప్పినఅ ప్రకారమే తన పథకాన్ని అమలు చేశాడు.. అందరూ సులువుగా తప్పించు కున్నారు. అందుకే అన్నారేమో.. చదువుకున్నోడి కంటే చాకలి మేలని..విద్యాధి కులకు క్షమాపణలతో..కాక పోతే ఒక్కోసారి మేధస్సు కంటే సమయస్ఫూర్తి ఎక్కువగా ఉపయోగపడుతుం దన్నది నిజం..ఆరు పన్నెండ్లు ఎంత అంటే ఫోను తీసి కాలిక్యులేటర్ ఓపెన్ చేసి లెక్క కడుతున్న రోజులు.. బుర్రలకు బూజులు పట్టవా మరి.!!

-ఎలిశెట్టి సురేష్ కుమార్
విజయనగరం
9948546286

# రాష్ట్ర వృద్ధిరేటులో కీలక పాత్ర పోషించే పశుసంవర్ధక శాఖకు అత్యధిక ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

2014-19 మధ్య CAGR 21 శాతం ఉండగా...2019-24 మధ్య ఈ వృద్ధి 11 శాతానికి తగ్గింది. 2024–25లో రూ.1.69 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రాష్ట్ర GSDPలో ఇది 11.23 శాతం. 2025–26 సంవత్సరానికి ఈ రంగంలో జీఎస్డీపీ వృద్ధి లక్ష్యం రూ.1,95,460 కోట్లుగా పెట్టుకున్నాం. పాడి రంగంతో పేదల జీవితాల్లో మార్పులైవ్ స్టాక్‌పైన 42 లక్షల కుటుంబాలు అధారపడి జీవిస్తున్నాయని, పాడి పరిశ్రమ ద్వారా పేదల బతుకుల్లో మార్పు వస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో రైతుల ఆదాయాలు రెట్టింపు అయ్యాయి. కానీ తరువాత వచ్చిన ప్రభుత్వాలు సమర్ధవంతంగా పని చేయలేదు. మా ప్రభుత్వంలో పాడి పరిశ్రమలో 22 శాతం సీఏజీఆర్ సాధించాం. జీఎస్టీలో రూ.లక్షా 69 వేల కోట్ల రూపాయలే లైవ్ స్టాక్ విభాగం నుండి వస్తోంది. 18 లక్షల హెక్టార్లలో ఉద్యానవన పంటలు సాగైతే రూ.లక్షా 55 వేల కోట్ల ఆదాయం వస్తుంది. అదే 50 లక్షల హెక్టార్లలో పండే వ్యవసాయ పంటల కారణంగా రూ.55 వేల కోట్లు వస్తోంది. అందుకే అధిక ఆదాయాన్నిచ్చే ఉద్యానవన పంటలను ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నాం. 18 లక్షల హెక్టార్లను 36 లక్షల హెక్టార్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వ్యవసాయ రంగంలో మనమే టాప్ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంది. కానీ సేవల రంగం కూడా మెరుగవ్వాలి. ఇండస్ట్రీలు కూడా పెరగాలి. తెలంగాణ ఆదాయంలో 67 శాతం సేవల రంగం నుండే వస్తోంది. అదే మన రాష్ట్రంలో 46 శాతం మాత్రమే ఉంది. రాష్ట్రంలో సేవల రంగంతోపాటు ఇండస్ట్రీని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. మంచి అరోగ్యం కోసం ప్రోటీన్ ఫుడ్ వైపు ప్రజలు మళ్లుతున్నారు. మిల్లెట్స్ వంటి వాటిపై ఆసక్తి చూపతున్నారు. వీటితోపాటు పండ్లు, కూరగాయలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకోసమే మనం ఉద్యానవన పంటలను అధికంగా పండించాలి. ఉద్యావన పంటల సంరక్షణ కోసం మైక్రో ఇరిగేషన్ చాలా అవసరం. మైక్రో ఇరిగేషన్‌పై అప్పటి వాజ్ పేయి ప్రభుత్వానికి నేనొక నివేదిక ఇచ్చాను. ఆ నివేదికనే ఇప్పటికీ మైక్రో ఇరిగేషన్‌కు ఒక బైబిల్‌గా వాడుతున్నారు. మైక్రో ఇరిగేషన్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిరునామాగా ఉంది.పాడి, పౌల్ట్రీ పరిశ్రమలను లాభాల బాట పట్టిస్తాంపాడి, పౌల్ట్రీ పరిశ్రమలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుంది. ఈ రెండు రంగాలను లాభాల బాట పట్టిస్తాం. గ్రామస్థాయిలో డెయిరీ షెడ్లకు ప్రాపర్టీ టాక్స్, హౌస్ టాక్స్ రద్దు చేస్తాం. కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ఆన్ లైన్ లో పెడతాం. అలాగే రాష్ట్రంలో మొబైల్ అంబులెన్స్ లు ఎన్ని ఉన్నాయి, ఇంకెన్ని అవసరమో అధ్యయం చేస్తాం. నరేగా ఇంటిగ్రేట్ చేస్తున్నాం. అవసరమైతే వాటిని డ్వాక్రాకు అప్పగిస్తాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో మాట్లాడి దానిపై కార్యాచరణ రూపొందిస్తాం. ప్రతి రైతుకు నరేగా ద్వారా వాటర్ సప్లయ్ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. బీసీల్లో కులవృత్తుల వారిని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. యాదవ, కురబలతో పాటు అన్ని వర్గాల వారిని ఆదుకుంటాం. డెయిరీకి మైక్రో ఇరిగేషన్ వర్తింపచేస్తాం. మైక్రో ఇరిగేషన్‌లో 2.50 లక్షల ఎకరాలకు ఈ ఏడాది ప్రాధాన్యత ఇచ్చాం. సోలార్ పవర్ వెయ్యి యూనిట్ల వరకు పర్మిషన్ ఇస్తాం.

మహిళలు తేలిగ్గా గడ్డి కోసేలా కటింగ్ మిషన్స్ అందుబాటులోకి తెస్తాం. డెయిరీని ఎలా ముందుకు తీసుకుపోవాలి, ఖర్చు ఎలా తగ్గించాలి పశువుల ఎలా చూసుకోవాలనే అంశంపై అధ్యయనంతో అవగాహన కల్పిస్తాం. నేను నిత్య విద్యార్థినినేనేప్పుడూ నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూనే ఉంటాను. టెక్నాలజీలో చాలా మార్పులు వస్తున్నాయి. దాన్ని అందిపుచ్చుకున్నవారు మాత్రమే ముందుకు సాగగలరు. హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసిన కారణంగా ప్రపంచంలోనే అత్యధిక తలసరి ఆదాయం పొందుతున్న వారు భారతీయులు కాగా అందులో 35 శాతం మంది తెలుగు వారు ఉన్నారు. ప్రస్తుతం నాలెడ్జ్, టెక్నాలజీ అందుబాటులో ఉన్నాయి. వీటిని ఉపయోగించుకొని ఎంట్రప్రెన్యూర్లను తయారు చేయాలి. అందుకోసం ఏర్పడిన సంస్థనే జీఎఫ్ఎస్టీ. ఈ సంస్థ ముందుకు సాగేందుకు కొంతమేరకు మేం సహాయపడతాం... దీన్ని జాతీయ స్థాయిలో గొప్ప సంస్థగా రూపు దిద్దవలసింది నిర్వాహకులే. నాంది ఫౌండేషన్ నా సహాయంతో రెడ్డి ల్యాబ్స్ అధినేత అప్పట్లో ప్రారంభించారు. ఆ తర్వాత దాని నిర్వహణ ఆనంద్ మహీంద్రా చేతికి వెళ్లింది. ఇప్పుడు నాంది ఫౌండేషన్ ఎంత సేవ చేస్తుందో మనం చూస్తూనే ఉన్నాం. అలాగే బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ఒక ట్రస్టు గా ఆ రంగంలో సేవలందిస్తున్న సంస్థల్లో దేశంలోనే మేటైన ట్రస్టుగా ఉంది. అలాగే ఎన్. టి.ఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ను కూడా ఏర్పాటు చేసి సేవలందిస్తున్నాం. ఐదేళ్ల విధ్వంసాన్ని అధిగమిస్తున్నాంగడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో జరిగింది మామూలు విధ్వంసం కాదు. రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ప్రజలపై వేసి వెళ్లారు. బ్రాండ్ ఏపీ మైనస్‌కు పడిపోయింది. ఆంధ్రప్రదేశ్ పేరు చెబితేనే పారిశ్రామికవేత్తలు భయపడిపోయారు. అమ్మో ఏపీకి రామంటూ పరుగులు తీశారు. నా విశ్వసనీయతతో అందర్నీ రాష్ట్రానికి తిరిగి తీసుకొస్తున్నాను. ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం చుట్టాం. పేదరిక నిర్మూలనతో పాటు ఆర్థిక వ్యత్యాసాలు తగ్గిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పనిచేస్తాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. వివిధ వృత్తిదారులతో సీఎం ముఖాముఖిగొర్రెల ఫామ్ నడుపుతున్న నరేంద్ర యాదవ్ మాట్లాడుతూ...గొర్రెల పెంపకంపై తెలుసుకునేందుకు ప్రతి రోజూ యువకులు మా ఫామ్ కు వస్తుంటారు. మేము గొర్రెల పెంపకంపై ప్రభుత్వ ఆస్పత్రుల నుంచే సలహాలు తీసుకుంటున్నాము.

జమ్మలమడుగు నియోజకవర్గంలో మమ్మల్ని ఆదర్శంగా తీసుకుని 13 మంది గొర్రెల ఫామ్‌లు పెట్టుకున్నారు. మాకు 24 గంటలూ సింగిల్ ఫేజ్ విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలి. కోవా తయారీదారు జుబేదా మాట్లాడుతూ మేము పాల కోవా తయారుచేస్తాం. 2014లో మీరు సీఎం అయ్యాక డ్వాక్రా బజార్లలో విక్రయించేవాళ్లం. 2017లో పశువుల పెంపకం చేపట్టాము. 200 గేదెలు ఉండేవి. గత ప్రభుత్వంలో ఇబ్బందులు వచ్చాయి. కేసులు పెట్టి వేధించారు. అయినా ధైర్యంగా నిలబడ్డాను. డెయిరీ నడుపుతున్న శ్రీపద్మ మాట్లాడుతూ పశువుల మేత కోసం గడ్డి పెంచుకోవాలంటే నీరు పెట్టడానికి మనిషిని పెట్టుకోవాలి. ఇందుకోసం పశుసంవర్థక సంస్థ ద్వారా సాయం చేయండి. నా దగ్గర 50 పశువులు ఉన్నాయి. నెలకు రూ.15 వేలు కరెంటు బిల్లు వస్తోంది. 10 కేవీ కరెంటు వాడుతున్నాను. దీనికి సరిపడా సోలార్ ప్యానల్స్‌ను ప్రభుత్వం అందిస్తే ఖర్చు తగ్గుతుంది.

## పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణ


మొదటిపేజీ తరువాయి

మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది.

మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర' పరీక్ష విజయవంతం

మొదటిపేజీ తరువాయి



ఇది మొదటి స్థాయి రక్షణగా 20 మీటర్ల లెథల్ రేడియస్‌తో డ్రోన్ సమూహాలను నాశనం చేసే అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లను, రెండవ స్థాయిగా ఖచ్చితమైన నాశనం కోసం గైడెడ్ మైక్రో-మిసైల్‌లను ఉపయోగిస్తుంది. ఈ వ్యవస్థ 5,000 మీటర్ల ఎత్తులోని హై-ఆల్టిట్యూడ్ ప్రాంతాలతో సహా విభిన్న భూభాగాల్లో సులభంగా అమలు చేయడానికి రూపొందించబడింది. ఇది భారత సాయుధ దళాల ఆపరేషనల్ డిమాండ్లను తీరుస్తుంది. SDAL ఈ వ్యవస్థ యొక్క స్వదేశీ డిజైన్, ఖర్చు-సమర్థత, శత్రు UAVలను నాశనం చేయడానికి అంకితమైన రాకెట్, మైక్రో-మిసైల్‌ల అభివృద్ధిని హైలైట్ చేసింది.

ఈ వ్యవస్థ మాడ్యులర్‌గా ఉండి, జామింగ్, స్పూఫింగ్‌తో కూడిన సాఫ్ట్-కిల్ లేయర్‌ను కలిగి ఉంటుంది.రాడార్, ఇతర భాగాలను వినియోగదారు అవసరాలకు అనుగుణంగా కాన్ఫిగర్ చేయవచ్చు. ఇది లేయర్డ్, టైర్డ్ ఎయిర్ డిఫెన్స్ కవరేజీ కోసం సమన్వయంతో పనిచేస్తుంది. దీర్ఘ దూర లక్ష్యాలను ఎంగేజ్ చేయగలదు. ఇది ప్రస్తుత నెట్‌వర్క్-సెంట్రిక్ వార్‌ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సజావుగా ఇంటిగ్రేట్ అయ్యేలా రూపొందించబడింది. ఈ వ్యవస్థ యొక్క రాడార్ 6 నుంచి 10 కి.మీ. దూరంలోని చిన్న గాలి బెదిరింపులను గుర్తించగలదు. దాని ఎలక్ట్రో-ఆప్టికల్/ఇన్‌ఫ్రారెడ్ (EO/IR) సెన్సార్ సూట్.. తక్కువ రాడార్ క్రాస్-సెక్షన్ లక్ష్యాలను ఖచ్చితంగా గుర్తిస్తుంది."మేక్ ఇన్ ఇండియా" విధానానికి ఇది మరో గౌరవం. భారతదేశం యొక్క బలమైన ఎయిర్ డిఫెన్స్ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే ప్రగతిశీల చర్యగా నిలుస్తుంది.



## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్... శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ:భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 52వ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ గవాయ్ ఈ పదవిని అలంకరించిన తొలి బౌద్ధ మతస్థుడు కావడం, అలాగే షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి ఈ స్థాయికి చేరిన రెండో వ్యక్తి కావడం విశేషం.బంధనల ప్రకారం, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో రాష్ట్రపతి, జస్టిస్ గవాయ్‌తో భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఇతర న్యాయ ప్రముఖులు, ఉన్నతాధికారులు మరియు జస్టిస్ గవాయ్ కుటుంబ సభ్యులు హాజరైనట్లు సమాచారం. ఈ సందర్భంగా నూతన సీజేఐ బీఆర్ గవాయ్ కి ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. "భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ఆయన పదవీకాలం అత్యంత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## మరో 100 కోట్ల సంవత్సరాల్లో భూమిపై ఆక్సిజన్ మాయం

భూగోళం భవిష్యత్తుపై జపాన్‌లోని టోహో విశ్వవిద్యాలయ పరిశోధకులు ఆందోళనకరమైన విషయాలను వెల్లడించారు. సుమారు ఒక బిలియన్ (వంద కోట్లు) సంవత్సరాల తరువాత భూమిపై ప్రాణవాయువు అదృశ్యమవుతుందని, తద్వారా ప్రస్తుతం ఉన్న జీవరాశి మనుగడ అసాధ్యంగా మారుతుందని తమ అధ్యయనంలో తేల్చారు. నాసా (NASA)కు చెందిన గ్రహ నమూనాలను ఉపయోగించి చేసిన ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత సైంటిఫిక్ జర్నల్ 'నేచర్ జియోసైన్స్' లో 'ది ఫ్యూచర్ లైఫ్‌స్పాన్ ఆఫ్ ఎర్త్స్ ఆక్సిజనరేటెడ్ అట్మాస్ఫియర్' (భూమి ఆక్సిజన్ సహిత వాతావరణ భవిష్య జీవితకాలం) పేరుతో ప్రచురితమయ్యాయి.టోక్యోలోని టోహో విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కజుమి ఒజాకి నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం, సూర్యుడి వయసు పెరిగే కొద్దీ భూ వాతావరణంలో సంభవించే మార్పులను అంచనా వేయడానికి సుమారు 400,000 అనుకరణలు (సిమ్యులేషన్లు) నిర్వహించింది. ఈ విశ్లేషణ ద్వారా భూమిపై ఆక్సిజన్ స్థాయిలు గణనీయంగా పడిపోయే సమయం గురించి ఒక అంచనాకు వచ్చారు.ఈ అధ్యయనం ప్రకారం, సూర్యుడు వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా, ప్రకాశవంతంగా మారతాడు. ఈ సౌర వికిరణం పెరుగుదల భూమి వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది, ఇది పలు మార్పులకు దారితీస్తుంది.

## యెర్నిమాంబ అమ్మవారి శుభముహూర్తపు రాట మహోత్సవ వేడుకలో పాల్గొన్న సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి పద్మజ





ప్రజాభూమి విశాఖపట్నం

శ్రీ యెర్నిమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవంలో భాగంగా ఈరోజు అమ్మవారి శుభ ముహూర్తపురాట వేడుకలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సతీమణి పద్మజ పాల్గొన్నారు. అమ్మవారి రాట మహోత్సవ వేడుక అనంతరం గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ,తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈరోజు నుంచి 18 వ తేదీ వరకు వార్షిక జాతర మహోత్సవములు జరుగుతాయని ఆలయ ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో, అధికారులు, అర్చకులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు...

## 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జివికె చిన్మయ విద్యార్థుల విజయకేతనం

ప్రజాభుమి నెల్లూరు:

ఇందుకూరుపేట కొత్తూరు జివికె చిన్మయ విద్యాలయ10వ తరగతి పరీక్ష ఫలితాలలో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు . అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు బి కార్తీక లక్షయ 478/500 (95.6 %) ప్రథమ స్థానములో నిలిచింది.జి పూర్వి కాక్షయ 461/500 (92.2%) ద్వితీయ స్థానములో నిలిచింది.
ఆర్ రోషిని 456/500 (91.2%)మరియు బి వెంకట హేమసంయుక్త 456/500 (91.2%) తృతీయ స్థానములో నిలిచారు.ఈ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జివికె చిన్మయ విద్యాలయ కరస్పాండెంట్ బద్దెపూడి హరిత గారు, ప్రిన్సిపాల్ బసివి రెడ్డి గారు, బ్రహ్మచారి హరీష్ చైతన్య గారు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## వరుస చోరీలు ఆపై గంజాయి దందా

**నేరాల్లో ఆరితేరిన అక్బర్ భాష - జైలుకు వెళ్లడం రావడం మళ్లీ నేరాలు**

**శాంతి భద్రతలకు విఘాతముగా మారిన అక్బర్**

**ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలే - అక్బర్ బాషా పై పిడి యాక్ట్**

**భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు చర్యలకు అభినందనలు**

ప్రజాభుమివిజయవాడ భవానిపురం–:



తొలి నుంచి వివాదమే అన్నా తమ్ముడు ఒకరి తర్వాత ఒకళ్ళు, స్థానికులను ఆపై బంధువులను ఇక స్నేహితులని ఒక రనీ కాదు ఎవరి పైన అయినా సరే కొట్టడం తిట్టడం ఆ వ్యక్తులను దోచుకోవడం, అతని కన్ను పడి చే చాలు ఏదో విధంగా ఆ వస్తువుని మాయం చేయడం.
ఇక తర్వాత అక్కడితో జల్సాలు ఆగలేదు ఇంకా జల్సా జీవితం గడపాలని భావించాడు, దొంగతనాలు చేయడం పలువురు వ్యక్తులను మోసం చేయడం మాయ చేయడం, మహిళలను బెదిరించడం లొంగకపోతే వారి సంగతి తెలుస్తారని చెప్పడం, షేక్ అక్బర్ బాషా భవానిపురం స్టేషన్ పరిధిలో నివసించే వ్యక్తి ఆగడాలకు అంతులేకుండా పోయింది, భవానిపురం సిఐ గా వచ్చిన ఉమామహేశ్వరరావు ఈ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు, ఎంతటి వ్యక్తులైనా సరే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ముందుగా ఒకసారి వార్నింగ్ ఇస్తారు, వార్నింగ్ సరిచేసుకొని వారు సక్రమమైన పద్ధతిలో వెళితే క్రమశిక్షణ చర్యలు ప్రకారం వారిపై నిఘా వేసి పోలీసులు ప్రజలకు ఎటువంటి భంగం కలిగించకుండా ఉండే రీతిలో చర్యలు చేపడుతూ వస్తున్నారు. చోరీలు బాగా ముదిరిపోయాడు భయమనేది అతనిలో కనిపించట్లేదు జైలుకు వెళ్తున్నాడు ఆపై బెయిల్ పై బయటకు వస్తున్నాడు, ఇదే అతనికి రొటీన్ గా మారిపోయింది.
పోలీసులు ఇచ్చిన కౌన్సిలింగ్లో ముందస్తుగా అతని నేరాల చిట్టాను మార్పు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారు అక్బర్ భాషలో ఏమాత్రం మార్పులు రాలేదు తాను తప్పు చేశానని భావన కనిపించడం లేదు, నేరాలు చేయడమే పనిగా పెట్టుకుని ప్రజాశాంతికి భంగం కలిగించే రీతిలో చేస్తున్న చర్యలపై భవానిపురం పోలీసులు ఉక్కు పాదం మోపారు, పిడి యాక్ట్ ను అమలు చేసి ఎంతటి వ్యక్తులైన ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని భవానిపురం సీఐ ఉమామహేశ్వరరావు హెచ్చరికలు జారీ చేశారు. భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు తీసుకున్న చర్యలను స్థానికులు భవానిపురం ప్రాంత వాసులు అభినందిస్తున్నారు.

## ఏటీఎంలో చోరీకి ప్రయత్నం

ప్రజాభూమి ముద్దనూరు



తాడిపత్రి కడప జాతీయ రహదారిలో రాత్రి గుర్తుతెలియని దొంగలు చోరీకి ప్రయత్నం చేశారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న వన్ ఇండియా ఏటీఎంలో రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. అయితే ఏటీఎంలో ఎలాంటి నగదు చోరీ కాలేదని తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే జిల్లా క్లూస్ టీం అధికారులకు సమాచారం తెలపగా క్లూస్ టీం సీఐ రుక్మిణి దేవి వచ్చి సంబంధిత ప్రాంతంలో వేలిముద్రలు సంబంధిత సమాచారాన్ని సేకరించి క్లూస్ టీం, పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## సిబ్బందికీ అడ్వాన్స్ పేమెంట్ పంపిణీ

### - సర్పంచ్ చొరవతో సంతోషం వ్యక్తం

ప్రజాభూమి, వేంపల్లె

గత ఐదు నెలల నుంచి పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో బుధవారం సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు తన సొంత నిధులతో రూ. 10 లక్షల నగదును డీఎల్పిఓ చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అడ్వాన్స్ పేమెంట్ కింద ఈ నగదు మొత్తాన్ని ఆయా సిబ్బందికి పంపిణీ చేశారు. సర్పంచ్ తమ సమస్యల పట్ల స్పందించి తన సొంత నిధులు తమకు ఇవ్వడం సంతోషంగా ఉందని సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



## ప్రతినిధులను ప్రశ్నిస్తే చంపేస్తారా? గాజువాక లో అరాచక పాలన సాగిస్తున్న పల్లా

**అరాచ శక్తి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు**
**నయవంచకుడైన ఎమ్మెల్యే పల్లాపై చర్యలు తీసుకోవాలి**
**రాష్ట్ర శాసనసభాపతి అయ్యన్న పాత్రుడు దృష్టి కి**
**తీసుకెళ్లిన తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్ డిమాండ్**

ప్రజాభూమి విశాఖపట్నం

గాజువాక టిడిపి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు అరాచక శక్తిగా మారిపోయి ప్రజలపై దాడులు చేయడంతో పాటు ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ ఆరోపించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడుగా నియమితులైన నాటి నుండి పల్లా శ్రీనివాస్ నయవంచకునికి ప్రతిరూపంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. బుధవారం నర్సీపట్నంలో ఒక ప్రైవేట్ హొటల్ జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బివి.రామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావుపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. గాజువాక ప్రాంతంలో ప్రభుత్వ, స్టీల్ ప్లాంట్ కి సంబంధించిన ఆస్తులను పల్లా అండ్ కో కబ్జాలకి పాల్పడి కోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యే పల్లా అక్రమాలపై తాను సీబిఐ ఇతర దర్యాప్తు సంస్థలకి ఫిర్యాదు చేస్తే తనపై పల్లా తన



అనుచరులతో దాడి చేయించారని ఆరోపించారు. తనపై జరిగిన దాడిని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన పోలీసులు ఎమ్మెల్యే ఒత్తిడి కారణంగా చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేసిన అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసినందుకు, పల్లా దందాలను ప్రశ్నించినందుకు, తాను ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో పల్లా ఆగడాలని ఆధారాలతో బయటపెట్టగా వాటిని పత్రికల్లో ప్రచురించిన విలేకరులు, ప్రసారమాధ్యమాల్లో ప్రసారం చేసిన కెమెరా జర్నలిస్టులపై దాడులు చేయించారని బి.వి.రామ్ ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తే చంపేస్తారా అని ఆయన నిలదీశారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాస రావు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సింది పోయి, కబ్జాలు, సెటిల్మెంట్లు, భూదందాలతో బీహార్ రాష్ట్రాని కన్నా ఎక్కువ హింసకు పాటుపడుతూ భయ భ్రాంతులకి గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పల్లా శ్రీనివాస రావు టిడిపి అధ్యక్షునిగా కేవలం రాజధాని అమరావతి, విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాలకే పరిమితమయ్యారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనపై విరుచుకుపడిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే పల్లా అకృత్యాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. దోచుకోవడం, దాచుకోవడం, పంచుకోవడం దండుకోవడం, లోబర్చుకోవడం వంటి పంచ సూత్రాలను పల్లా శ్రీనివాసరావు ఆచరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల పక్షాన తాను ఎప్పుడూ పోరాటం చేస్తానని, ప్రజల యొక్క ఆశీస్సులు కోరుకుంటున్నానని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు అనుచరుడైన మురళి ఎన్నో అరాచకాలు చేస్తున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మాకవరపాలెం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకస్మిక తనిఖీ

### పోలీసు విధుల్లో నాణ్యత పెంపునకు సూచనలు

ప్రజా భూమి విశాఖపట్నం

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని మాకవరపాలెం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని శుభ్రత, నిర్వహణ, రికార్డుల సంరక్షణను సమీక్షించారు. అన్ని రికార్డులు సమయానికి నవీకరించాలనే సూచనలతో పాటు, నేర నివారణపై మరింత దృష్టి పెట్టాలన్నారు.స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంటున్న నేరాల స్వరూపం గురించి అధికారుల నుంచి సమాచారం తీసుకున్న ఎస్పీ నేర చరిత్ర గలవారి మరియు అనుమానితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులకు, మహిళలకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మరియు మహిళా చట్టాలపై శక్తి యాప్ ప్రాముఖ్యతను తెలిపి ప్రతి ఒక్కరూ



యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. రహదారి భద్రతా ప్రమాణాలు, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు అనేది నేర నియంత్రణలో కీలకమని, దీనిపై ప్రజలలో అవగాహన పెంచాలని స్పష్టం చేశారు.తనిఖీ అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, వారి సేవలను అభినందించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సహాయాన్ని అందించేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ తనిఖీ సందర్భంగా నర్సీపట్నం డీఎస్పీ శ్రీ పి.శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రావతమ్మ, తదితరులు ఎస్పీతో ఉన్నారు.

## జర్నలిస్టుల భరోసాగా నిలిచిన ఎమ్మెస్సార్ ప్రసాద్ - సేవాభావానికి నిండు నమస్సులు

ప్రజాభూమి విశాఖపట్నం

పాత్రికేయ ప్రపంచంలో ఓ అరుదైన వ్యక్తిత్వం... అవసరంలో ఉన్న జర్నలిస్టులకు కర్తవ్యం కాదు, బాధ్యతగా, మానవతా దృక్పథంతో సహాయాన్ని అందించడమే ఆయన ధ్యేయంగా మలుచుకున్నారు. అలాంటి మానవతా మూర్తి వి డిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్, "నగరంలో నేడు" గ్రూపు అడ్మిన్ ఎమ్మెస్సార్ ప్రసాద్ బుధవారం జరిగిన తాజా సంఘటన ఆయన సేవాభావానికి, హృదయానికి మరో స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది. సీనియర్ పాత్రికేయుడు వడ్డాది ఉదయ్ కుమార్ తన తల్లి సుబ్బలక్ష్మి సంవత్సరిక నిర్వహణకు కొంత ఆర్థిక సహాయం అవసరమని ఎమ్మెస్సార్ ప్రసాద్ ని ఆశ్రయించారు. ఎప్పటిలాగే ఆలస్యం చేయకుండా స్పందించిన ఎమ్మెస్సార్, తనవంతు సహాయం అందించడమే కాకుండా, గ్రూపు సభ్యులను కూడా ప్రేరేపించారు.ఈ మాటలకన్నా సభ్యుల స్పందన మరింత గొప్పదిగా నిలిచింది. కేవలం కొన్ని గంటల్లోనే



సభ్యులు ఒక్కొక్కరుగా స్పందిస్తూ సుమారు ?50,000 వరకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సంఘటన పాత్రికేయుల ఐక్యతకు, సహృదయతకు, మానవతా విలువలకు నిదర్శనం.ఇది ఒక్క ఉదాహరణ మాత్రమే కాదు. ఇటువంటి సంఘటనలు ఎమ్మెస్సార్ ప్రసాద్ సేవా యాత్రలో పునరావృతమవుతూనే ఉన్నాయి. విధి నిర్వహణలో నిస్వార్థత, సహృదయత, సమష్టి సంక్షేమం అనే భావనను నాటేందుకు ఎన్నో సంవత్సరాలుగా ఆయన "నగరంలో నేడు" అనే గ్రూపు ద్వారా అలుపెరుగని కృషి చేస్తున్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం చైతన్యాన్ని నింపుతున్నారు..ఈ సేవాభావం ఇంకా ఎన్నో మంది పాత్రికేయుల జీవితాల్లో వెలుగుని నింపాలని, ఆయన మార్గంలో మరెన్నోమంది నడవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ఆయనకు మనఃపూర్వక అభినందనలు.

## క్వారీల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరి: సమావేశంలో కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజాభూమి రాజమహేంద్రవరం

క్వారీల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్ఎంసి, మైన్స్, ఆర్ అండ్ బి తదితర సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరం సమీపంలోని, రామదాసు పేట, సుబ్బారావు నగర్‌లోని మెటిరియలాజికల్ బెల్టులో మూడు దశాబ్దాలుగా రోడ్డు మెటల్ క్వారీలను నిర్వహిస్తున్నారన్నారు. క్వారీ లీజు పొందిన 51 సంస్థలు మెటల్ తవ్విన అనంతరం క్వారీని మట్టితో పూడ్చాలి అనే నిబంధనని పాటించలేదనే విషయం తెలియ వచ్చిందన్నారు. ఈ క్వారీల వల్ల రహదారి ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ఆ రహదారి మార్గంలో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. క్వారీ లీజు సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఆయా క్వారీలని నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు పాటించని లీజు దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండున్నర కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించి, దానికి ఫెన్సింగ్ వేయడంతోపాటు లైటింగ్, సైన్ బోర్డులు, సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అక్కడ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి సాంకేతిక అంశాల పరిశీలనకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన లీజుదారుల వివరాలను అన్ని శాఖలకు



పంపాలని, రిక్లమేషన్ ఛార్జీల రికవరీ కోసం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తదుపరి 22ఎ కింద ఉన్న భూముల క్రమబద్ధీకరణ చర్చించారు. రాజేంద్రనగర్, సుబ్బారావు పేట, నెహ్రూ నగర్, బర్మా కాలనీ, బత్తిన నగర్, సంజీవయ్య నగర్, సింహాచల నగర్, రామదాసు పేట, ఆనంద నగర్‌లో ఉన్న 22ఎ భూముల క్రమబద్ధీకరణ వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, మైనింగ్ శాఖ సహాయ సంచాలకులు డి.ఫణిభూషణ్‌రెడ్డి, నగర ప్రణాళిక అధికారి జి.కోటయ్య, ఎస్ఇ ఎంసిహెచ్. కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ ఎస్‌బివి.రెడ్డి, డిపిఆర్ఒ వై.బాలకృష్ణ పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

ప్రజాభూమి కొవ్వూరు

ఈ క్రాఫ్ట్ ప్రకారం 1121 పిఆర్‌పి రకం ధాన్యం ప్రతి గింజనూ ప్రభుత్వం తక్షణం కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతులు గామన్‌బ్రిడ్జి హైవేపై ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా సుందర్‌బాబు మద్దతు తెలిపి మాట్లాడారు. రైతులు, కౌలు రైతుల వద్దనున్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలన్నారు. రబీ ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తయిందనే పేరుతో కొనుగోళ్లు నిలిపివేయడం తగదన్నారు. దీని వల్ల రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనానరు. మిల్లర్లు, ప్రైవేట్ వ్యాపారులు కూడా ధాన్యం కొనే పరిస్థితి లేదన్నారు. కొనుగోలు లక్ష్యం పూర్తయినా, ప్రతి గింజా కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కావడం లేదన్నారు. కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు, నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం, దేవరపల్లి, నల్లజర్ల తదితర మండలాల్లో కొనుగోలు చేయాల్సిన ధాన్యం ఇంకా కళ్లాల్లోనే ఉండిపోయిందన్నారు. కొంత ధాన్యం వాహనాల్లోకి లోడ్ చేశారన్నారు. అవి



కూడా నిలిచిపోవడంతో కిరాయిలు పెరిగి రైతులు నష్టపోవాల్సి వస్తుందిన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే రైతాంగంతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# క్రియాశీలక సభ్యులకు కిట్లు అందజేత

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జనసేన పార్టీ సభ్యులకు క్రియాశీలక సభ్యులకు పోలవరం శాసనసభ్యులు బాలరాజు కిట్లను అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులకు క్రియాశీల సభ్యత్వ కిట్లను అందించటం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశింది మ్మెల్యే చిర్రి బాలరాజు జనసేన పార్టీ విధివిధనాలు, పవన్ కల్యాణ్ కార్యకర్తల కోసం తీసుకునే జాగ్రత్తలను వివరించారు, ప్రతి ఒక్క వాలంటీర్ చాలా బాగా పని చేసి సభ్యత్వాల నమోదు చేశారని ప్రశంసించారు. ఇదే ఉత్సాహంతో పార్టీ పటిష్టం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని సూచించారు. కిట్లను అన్ని గ్రామాల్లో నమోదిత కార్యకర్తలకు అందచేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మ్మెల్యే తో పాటు పార్టీ కార్యాల సభ్యులు మరియు జీలుగుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు, కొయ్యలగూడెం మండలపార్టీ అధ్యక్షులు, జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ వాలంటీర్లు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో భాగంగా "బమ్మెర పోతన "జీవిత చరిత్ర వివరణ

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



పెదపాడు శాఖా గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ దత్తి రేణుక ఎల్లమ్మ "బమ్మెర పోతన" జీవిత చరిత్రను విపులంగా తెలియపరచి, మందార మకరంద మాధుర్య లొలికించే ఆంధ్ర మహాభారతాన్ని రచించిన బొమ్మర పోతన అచ్చమైన తెలుగు కవి,స్వచ్ఛమైన సహజకవి అని ఆ మహనీయుని గురించి వివరించి అనంతరం కే. రాజేశ్వరరావు రచించిన "చిట్టి రాజు ు గూని గుర్రం" అనే కథను విద్యార్థులచే చదివించడం,పుస్తక పఠనం చేయించడం జరిగి%శీ%ది. తరువాత ఆటవిడుపులో భాగంగా బాల,బాలికలకు కోకో ఆట నేర్పించి ఆడించడం జరిగి%శీ%ది.ఈ కార్యక్రమమునకు 31 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు. ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది. పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచి పెట్టడం జరిగిందని తెలియజేశారు.

# తాడిచర్లలో వైభవంగా 25 అడుగుల అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట





ప్రజా భూమి, కామవరపుకోట

మండలంలోని తాడిచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన 25 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టోత్సవ కార్యక్రమం బుధవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 4 వేల మంది భక్తులకు అఖండ అన్నసమారాధన నిర్వహించారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామచంద్ర శేషు, స్థానిక సర్పంచ్ పసుమర్తి పార్థసారథి బాబు, కోనేరు వెంకట సుబ్బారావు, ఘంటా సుధీర్‌బాబు, పెనుమర్తి రామ్‌కుమార్, సాయిల సత్యనారాయణ తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

# మిల్లర్ల ప్రతినిధులతో ధాన్యం కొనుగోలుపై దశ దిశ నిర్దేశిస్తూ సూచిస్తున్న ఆర్డిఓ రాణి సుస్మిత

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు

రైతుల నుంచి నేరుగా మిల్లర్లు కొనుగోలు చేసే ధాన్యం ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఉండాలని కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిడదవోలు పరిధిలో ఉన్న మిల్లర్ల ప్రతినిధులతో ధాన్యం కొనుగోలు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత రబీ సీజన్లో జిల్లాకి నిర్దేశించిన 3.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయాలని నిర్దేశించడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా ఆయా మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు చెయ్యడం జరుగుతున్నట్లు తెలిపారు. ప్రతి సీజన్ లో రైతుల నుంచి మిల్లర్లు నేరుగా ధాన్యం కొనుగోలు చెయ్యడం జరుగుతున్నట్లు తెలిపారు. అటువంటి లావాదేవీలు నిర్వహించే సమయంలో విధిగా "బి" రిజిస్టర్ లో సంబంధిత లావాదేవీల వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి వొచ్చిన ధాన్యం వివరాలు " ఏ " రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. కోనుగోలు కోసం రైతులని ఎటువంటి ఇబ్బందులకు గురి చెయ్య వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతి సీజన్ లో రైతుల నుంచి మిల్లర్లు నేరుగా కొనుగోలు చెయ్యడం సర్వసాధారణంగా జరిగే ప్రక్రియ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లో జమ చెయ్యడంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా గతంలో కంటే అధికంగా లావాదేవీలు జరుగుతున్నట్లు తెలిపారు. కావున మిల్లర్లు నేరుగా చేపట్టే కొనుగోలు విషయంలో చెల్లింపులు సంబంధించిన ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలోఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, తహసిల్దార్ బి. నాగరాజు నాయక్ , నిడదవోలు మండల మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. రమేష్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సుస్థిరపాలనకు నాంది పలికిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గంలో ప్రజా సమస్యల పరిష్కార యజ్ఞం నిర్విరామంగా కొనసాగుతోంది. ఇదేక్రమంలో బుధవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ వినతులందించేందుకు ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకు న్నారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కా రానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యమని చెప్పారు. దీంతోపాటూ అనేక ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటూ వాటన్నింటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలన్నింటికీ పరిష్కారమార్గాలు చూపనున్నట్లు ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీ మృతికి కారకులైన వైద్యులపై చర్యలు తీసుకోవాలి....వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలి....

**ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యూ.అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని....**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



పోలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీ మృతికి కారకులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యూ ) ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పోలవరం మండలంలో కొత్త కుంకాల గ్రామానికి చెందిన శిరీష మంగళవారం రాత్రి నొప్పులు రావడంతో పోలవరంలోని సామాజిక ఆరోగ్య ఆసుపత్రికి తీసుకువస్తే డాక్టర్ల అందుబాటులో లేకపోవడంతో డ్యూటీలో ఉన్న నర్సు పరీక్షలు చేశారని సకాలంలో డాక్టర్ ను పిలిచి మెరుగైన వైద్యం అందించడంలో ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. సకాలంలో వైద్యం అందని కారణంగా తెల్లవారుజామున గర్భిణి మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఆధునిక ప్రపంచంలో వైద్య పరంగా సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందినా ఏజెన్సీ ప్రాంతంలో నేటికీ పేదలకు వైద్యం అందరిని ద్రాక్షగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పాలకులు కేవలం ప్రకటనలకే పరిమితమైపోతున్నారని,పేద రోగులకు వైద్యం అందించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంఘటనలు జరిగినప్పుడు మాత్రం అధికారులు హడావిడి చేసి చేతుల దులుపుకుంటున్నారని మండిపడ్డారు.వైద్యుల నిర్లక్ష్యం పై సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన శిరీష కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా యంత్రాంగం తక్షణం స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, మండల, డివిజన్,జిల్లాస్థాయి ఆసుపత్రులలో నిరంతరం వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా వైద్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కోరారు.

# రోగులకు అందించే సేవలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



రోగులకు సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ సహించేది లేదని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. కరాటే రంగనాయకమ్మ సామాజిక ఆసుపత్రిని బుధవారం ఎమ్మెల్యే బాలరాజు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డులో రోగులను పరామర్శించి, వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించి, ఏజెన్సీకి కేంద్రంగా ఉన్న బుట్టాయగూడెం ఆసుపత్రిలో ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఆస్పత్రి పై వచ్చిన పలు ఫిర్యాదులను పరిశీలించి, సిబ్బంది నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పై వస్తున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఆసుపత్రి లోని పలు రికార్డులను పరిశీలించి రికార్డు వర్క్ లో నిర్లక్ష్యం వహించద్దని ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన నిధుల, ఖర్చుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి, రోగులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ ఎన్. గంగాభవాని, ఉన్నారు.

# వేంకటేశ్వర కాలేజ్ అడ్మిషన్ల విషయంలో అందరిని తప్పుదోవ పట్టించేలా మేనేజ్‌మెంట్ వైఖరి

## - మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ

ప్రజా భూమి, కామవరపుకోట



కామవరపుకోట శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల 2025 - 26 సంవత్సరం అడ్మిషన్ల విషయంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరిని తప్పుదోవ పట్టించేలా కళాశాల మేనేజ్‌మెంట్ వైఖరి ఉందని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ ఆరోపించారు. బుధవారం ఆయన కళాశాలకు వెళ్లి అక్కడ సిబ్బందిని ఈ విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ఎందుకు ? తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓ వైపు ఇదే ద్వారకాతిరుమల దేవస్థానానికి చెందిన భీమడోలు కాలేజ్‌లో అడ్మిషన్లు తీసుకుంటుంటే... కామవరపుకోట కాలేజ్‌లో ఎందుకు అడ్మిషన్లు తీసుకోవడం లేదన్నారు. తాను దేవస్థానం ఈవోతో మాట్లాడితే అడ్మిషన్లు జరుగుతున్నట్లు చెప్పారని.. కాని కాలేజ్‌లో చేరేందుకు వస్తోన్న వారికి అడ్మిషన్లు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. సాక్షాత్తూ కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేల సమావేశంలోనే ఆర్ఐవో వచ్చి 4 అడ్మిషన్లు జరిగినట్టు చెప్పడంతో పాటు ఎలాంటి సమస్యా లేదన్నారని.. గత నాలుగు రోజులుగా కాలేజ్‌లో మాత్రం అడ్మిషన్లు ఇవ్వడం లేదన్నారు. ఒకవేళ కాలేజ్‌లో అడ్మిషన్లు ఇవ్వని పక్షంలో ఇదే విషయమై బయట బోర్డు పెట్టాలి కదా అని ప్రశ్నించారు. ఇదే విషయమై కళాశాల సిబ్బంది మేనేజ్‌మెంట్‌కు ఈ విషయాన్ని తెలియజేస్తామని అన్నట్టు మురళీ తెలిపారు. 41 సంవత్సరాల క్రితం అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్ మెట్ట ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం ఈ కాలేజ్‌కు అనుమతి ఇస్తే... దేవస్థానం ఆధ్వర్యంలో ఈ కాలేజ్ ఏర్పాటైందని... ఇన్నేళ్లలో ఎంతోమంది విద్యార్థులు ఈ కాలేజ్‌లో చదువుకున్న ఉన్నత స్థానాలకు వెళ్లారని ఆయన గుర్తు చేశారు. కాలేజ్‌లో సకల సౌకర్యాలతో పాటు ప్రతి రోజు ద్వారకాతిరుమల దేవస్థానం నుంచి అన్న ప్రసాదం కూడా వస్తోందని.. ఈ కాలేజ్ మూసివేస్తే సమీపంలో 25 గ్రామాల పేద విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని... ఎట్టి పరిస్థితుల్లోనూ కాలేజ్‌ను మూయడానికి వీల్లేదన్నారు. కళాశాల యాజమాన్యం కలెక్టర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలను తప్పుదోవ పట్టించి కాలేజ్‌ను మూసి వేయాలని చూడడం హేయమైన చర్య అని మురళీ అన్నారు. కాలేజ్ అడ్మిషన్ల విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి కూడా తీసుకువెళ్లనున్నట్టు మురళీ చెప్పారు.

# రైతన్నా నేనున్నానంటున్న మంత్రి కందుల దుర్గేష్

**మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నిడదవోలు నియోజకవర్గంలో 8025 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు**

**రైతు పండించిన ప్రతి ధాన్యం గింజ కొంటామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న మంత్రి దుర్గేష్**

**విత్తనం నుండి విక్రయం వరకు అన్నదాతకు అండగా ఉంటామని హామీ**

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



నిడదవోలు నియోజకవర్గంలో మరో 8025 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.. అందులో భాగంగా నిడదవోలు మండలంలో 1000 మెట్రిక్ టన్నులు, పెరవలి మండలంలో 1000 మెట్రిక్ టన్నులు, ఉండ్రాజవరం మండలంలో 6025 మెట్రిక్ టన్నుల అదనపు ధాన్యం కొనుగోలుకు ఆదేశించినట్లు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో నిడదవోలు మండలంలోని అట్లపాడు, డి.ముప్పవరం, కోరుపల్లి, మునిపల్లి, పందలపర్రు, సమిశ్రగూడెం-1, సమిశ్రగూడెం-2, తాళ్లపాలెంలలో ఒక్కో గ్రామంలో 100 మెట్రిక్ టన్నుల చొప్పున ధాన్యం సేకరించనున్నామన్నారు. సింగవరం గ్రామంలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఆదేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.

అదే విధంగా పెరవలి మండలంలోని కానూరు-1, పిట్టల వేమరం, పెరవలి-1లో 150 మెట్రిక్ టన్నుల చొప్పున ధాన్యం సేకరిస్తామన్నారు. కానూరు అగ్రహారంలో 175 మెట్రిక్ టన్నులు, కాపవరంలో 75, నడుపల్లి, అజ్జారంలలో 50 మెట్రిక్ టన్నుల చొప్పున సేకరించనున్నామని పేర్కొన్నారు. అదే విధంగా ఖండవల్లి-3, ముక్కామల-1లో 100 మెట్రిక్ టన్నుల చొప్పున సేకరించనున్నారని వివరించారు. ఇక ఉండ్రాజవరం మండలంలోని కాల్దారి గ్రామంలో 1350, పసలపూడిలో 1100, మోర్త-2లో 950, ఉండ్రాజవరం-2,వడ్లూరులో 650 మెట్రిక్ టన్నుల చొప్పున, సత్యవాడలో 500, ఎస్ఆర్ పాలెంలో 400, తాడిపర్రులో 300, పలంగిలో 125 టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు.

రైతు పండించిన ప్రతి ధాన్యం గింజ కొంటాం అని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ధాన్యం సేకరణలో గతంలో పడిన పాట్లు ఏ ఒక్క రైతు పడకూడదని ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు. విత్తనం నుండి విక్రయం వరకు రైతన్నకు తానున్నానంటూ మంత్రి కందుల దుర్గేష్ భరోసానిచ్చారు.. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతుందని తెలిపారు.అన్నదాత ఆరుగాలం శ్రమించిన ధాన్యం కొనుగోళ్ల విషయంలో దుష్ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దగా పడ్డ రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. మంత్రి కందుల దుర్గేష్ చొరవతో ధాన్యం లక్ష్యం పెంపుకు చర్యలు తీసుకోవడంపై నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు లక్ష్యం పెంచమని అడిగిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన మంత్రి కందుల దుర్గేష్ పని తీరుపై నియోజకవర్గ రైతాంగం సంతోషం వ్యక్తం చేసింది. అంతేగాక కూటమి ప్రభుత్వం వచ్చాక ధాన్యం కొనుగోళ్లలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు కుమార్తె గీతిక వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యేలు





ప్రజా భూమి జగ్గంపేట

కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామానికి చెందినఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు,వెంకట పద్మావతిల కుమార్తె గీతిక ముక్కోలు గ్రామానికి చెందిన తోట వరహాలయ్య,కుమారిల దంపతుల కుమారుడు రాహుల్ శ్రీ వీర్ వివాహ వెనుక మే 14 వ తేది బుధవారం అన్నవరం వన్ రిసార్టులో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.వేద మంత్రాల సాక్షిగా ఒకటైన నూతన వధూవరులకు ఆశీస్సులు అందించేందుకు వివాహవేడుకకి పలువురు రాజకీయ ప్రముఖు హాజరయ్యారు.ఇరు కుటుంబాలకి రాజకీయ నేపథ్యం ఉండడంతో జిల్లాలో ప్రధాన పార్టీల నుండి పలువురు రాజకీయ ప్రముఖులు విచ్చేయడంతో అన్నవరం వన్ రిసార్ట్ లో సందడి వాతావరణం నెలకొంది. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప,ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తదితరులు కుటుంబ సమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అడవి జంతువులను వేటాడే వారిపై బైండోవర్ కేసులు

ప్రజా భూమి జగ్గంపేట



అడివి జంతువులకు ట్రాప్స్ పెట్టే అలవాటు ఉన్న జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామానికి చెందిన 4 మంది గతం లో కేసులు ఉన్న వారిమీద బౌండ్ ఓవర్ కేసు నమోదు చేసి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి కోర్టు లో హాజరు పెట్టి, కౌన్సిలింగ్ నిర్వహించిన జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్

## వివాహ వేడుకకు హాజరైన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం జగ్గంపేట పట్టణానికి చెందిన తుల్లా నరసింహారావు అబ్బాయి మహేష్ మరియు కీర్తి ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను,తుల్లా శ్రీను, రామకుర్తి బ్రహ్మాజీ, గుంటముక్కల చిన్న, కొలమూరి బుజ్జి,రేవూరి శ్రీను ఇతరులు పాల్గొన్నారు

## 15వేల కిలోమీటర్లు జ్యోతిర్లింగాల పాదయాత్ర తో జగ్గంపేట చేరుకున్న ముకేశ్ స్వామీజీ

### స్వాగతం పలికిన పాలచర్ల నాగేంద్ర చౌదరి



ప్రజా భూమి జగ్గంపేట

జ్యోతిర్లింగాలు యాత్రలో భాగంగా ఢిల్లీ రాష్ట్రానికి చెందిన ముఖేష్ స్వామీజీ పాదయాత్ర చేసుకుంటూ గంగోత్రి లో మొదలుపెట్టి మహారాష్ట్ర కర్ణాటక తమిళనాడు ఆంధ్రలో ఉన్న జ్యోతిర్లింగం దర్శనం చేసుకుని జగ్గంపేట మీదుగా వెళుతూ వారికి మంగళవారం సాయంత్రం జగ్గంపేట లో ఉన్న భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర నిర్వహణ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి వారికి ఘన స్వాగతం పలికి మోహన్ కృష్ణా రెసిడెన్సి లో వసతి, భోజన సదుపాయం కల్పించారు. బుధవారం ఉదయం టిఫిన్స్ వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉదయం మళ్లీ పాదయాత్ర లో ఈ ఆటంకాలు రాకూడదని వారు దిగ్విజయంగా పాదయాత్ర పూర్తి చేయాలని ఆ పరమేశ్వరుడు ఆశీస్సులు అందించి యాత్ర దిగ్విజయంగా పూర్తవాలని సోమలమ్మ అమ్మవారి గుడి లో ప్రత్యేక పూజలు చేయించి వారిని సాగనంపడం జరిగింది,ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ 45 సంవత్సరాల వయసులో సంసార జీవితం పక్కనపెట్టి ఆధ్యాత్మిక భగవంతుడు అనుగ్రహం కోసం తీర్థయాత్ర చేయడం జరుగుతుందని తెలియజేశారు. ముఖేష్ స్వామీజీ నాగేంద్ర చౌదరిని ఆశీర్వదించి వారు చేస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు హిందూ ధర్మ పరిరక్షణ కార్యక్రమం, గో సంరక్షణ కార్యక్రమలను అభినందించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు యదయాత్ర 9 నెలల క్రితం మొదలుపెట్టి ఇప్పటికి 7000 కిలోమీటర్లు ముగిసిందని ఇంకా ఎనిమిది వేల కిలోమీటర్లు యాత్ర కొనసాగుతుందని ముఖేష్ స్వామీజీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముచ్చుపల్లి వీర్రాజు, మణిదీప్, రెడ్డి సాయి, అప్పలరాజు, ప్రసాద్, మోహన్ సాయి కృష్ణ రెసిడెన్సిస్టాప్ పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో శారీరక మానసిక శిక్షణ తరగతులు..



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరంలో శ్రీ చైతన్య స్కూల్ నందు ఈనెల 18, 19, 20 తేదీలలో రాష్ట్రీయ స్వయం సేవ సంఘ్ కండ సమక్షంలో 15 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు లోపు వారికి వ్యాయామం, యోగాసనాలు, ఆటలు కథలు మొదలైన అంశాల ద్వారా దేశభక్తి, జాతీయ భావాలు,కలిగిన పౌరులుగా తీర్చి దిద్దే కార్యక్రమాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తామని ఖండ సంపర్క ప్రముఖ్ తోట వీరరాఘవ రావు తెలిపారు. ఈ మూడు రోజులు జరిగే చైతన్య స్కూల్ నందు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో 15 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలలోపు వారు వినియోగించు కోవాలని తోట వీర రాఘవరావు తో పాటు పలువురు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు కోరారు.

## 1/70 చట్టాన్ని, పేష చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి

### 15వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు

ప్రజా భూమి వి ఆర్ పురం



వి ఆర్ పురం మండలం రేఖపల్లి గ్రామంలో లో మే 14 అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు ఐటీడీఏ ముందు ఈ నెల 15వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభం అవుతున్నాయి 2025 నుండి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని, Go.No-3 ని పునరుద్ధరించాలని, 1/70 చట్టాన్ని, పేష చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలి. ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగాలు గిరిజనులకు కల్పించాలని అలాగే ఈ నెల 16వ తారీఖున చింతూరు సంత గ్రౌండ్లో సాయంత్రం 4 గంటలకు ఆదివాసి హక్కుల గర్జన సభ కు ఆదివాసీలంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆదివాసి జేఏసీ డివిజన్ వైస్ చైర్మన్ వేటకాని మల్లయ్య ఆదివాసి రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశానికి ఆదివాసి యువజన నాయకుడు వుయిక వికాస్, కార్తీక్, గంగుల నరేష్, వేటకాని సూరి, సారా పొందు, విశ్వంత్, వీర్ల శ్రీను, వేటకాని బాలకృష్ణ పేష కమిటీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విలేఖరికి ఏపీయూడబ్ల్యూజె భరోసా

### బియ్యం నిత్యవసరాలు పంపిణీ .

ప్రజా భూమి గండేపల్లి.



గత 20 రోజులుగా అనారోగ్యంతో వైద్యం పొందుతున్న విలేఖరికి ఏపీయూడబ్ల్యూజే అండగా నిలిచింది. బుధవారం గండేపల్లి మండలం మల్లేపల్లి వార్తా మండలి విలేకరిగా పనిచేస్తున్న నరవ వీరన్న అనారోగ్యంతో 20 రోజులుగా ఇంటి వద్ద ఉంటున్నాడు. రాజమండ్రి ప్రైవేట్ ఆస్పత్రిలో అవుట్ పేషెంట్ గా చికిత్స పొందుతున్నాడు. మెడ వెనుక వైపు నరం నలగడంతో మెడ నిశ్చలంగా నిలపలేకపోతున్నాడు. మెడ వద్ద ఎముక చిట్లినట్లుగా డాక్టర్లు చెప్పారు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. ప్రైవేట్ గా చిన్న ఉద్యోగం ఆధారం. ఏపీయూడబ్ల్యూజె ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పూర్వపు అధ్యక్షులు స్వాతి ప్రసాద్ దృష్టికి వెళ్ళింది. ఫలితంగా జగ్గంపేట నియోజకవర్గం నాయకులు, ముఖ్యులు వీరన్న ను కలిశారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పి, వీరన్న ఆరోగ్యం మెరుగుపడేదాకా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబ పోషణకు తాత్కాలికం గా 50 కేజీల బియ్యం, నూనె, పప్పులు, సబ్బులు ఇతర నిత్యావసరాలు అందించారు. ఇతర ఖర్చులు నిమిత్తం కొద్దిగా నగదును అందించారు. మరో నాలుగు రోజుల్లో అతనితో పాటు ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ ద్వారా అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటామన్నారు. అతనికి ఏ విధమైన కార్పొరేట్ వైద్యం అవసరమైన ప్రభుత్వం ద్వారా ఇప్పించేందుకు హామీ ఇచ్చారు. వీరన్న కోరుకునే అంతవరకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జగ్గంపేట నియోజకవర్గం అధ్యక్షులు అడపా వెంకటరావు, ప్రధాన కార్యదర్శి చింతల రాంబాబు, కాకినాడ జిల్లా నూతన ఉపాధ్యక్షులు పెనుగాడి సూర్యనారాయణ , ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పూర్వ కోశాధికారి వెలిది వెంకటరత్నం, అడబాల సుబ్రహ్మణ్యం, వల్లభ శెట్టి శ్రీను, మోటేపల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి లో జరుగు మహా సభని జయప్రదం చేయండి

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు




ఆదివాసి సంఘర్షణ మోర్చా అనుబంధ సంస్థ అయిన ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి సంఘం రాష్ట్ర మొదటి మహాసభ అనకాపల్లి లో జరుగుతున్నది ఈ సభను విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి సంఘం రాష్ట్ర నాయకుడు రేచుకట్ల సింహాచలం . విజ్ఞప్తి చేశారు ఆయన ఈరోజు ప్రత్తిపాడు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ మే 31 వ తారీఖున ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి సంఘం రాష్ట్రస్థాయి మహాసభ జరుగుతుందని మరియు జూన్ 8 – 9 తారీకు ల్లో జార?ండ్ రాష్ట్రం రాంచీలో ఆల్ ఇండియా ఆదివాసి సంఘర్షణ మోర్చ. జాతీయ మొదటి మహాసభలు జరుగుతున్నాయని అని తెలిపారు ఈ సభలకు ఆంధ్రప్రదేశ్ నుండి 50 మంది ప్రతినిధులు హాజరవుతారని ఆయన తెలిపారు. కెంద్ర ప్రభుత్వం చేపట్టి కగార్ ఆపరేషన్ వలన అనేకమంది గిరిజనులను చంపేస్తున్నారని భూమి కోసం భుక్తి కోసం హక్కుల కోసం పోరాటం చేస్తున్న హక్కుల కార్యకర్తలను చంపి గిరిజన ప్రాంతాల్లో మైనింగ్ మాఫియాలకు కార్పొరేట్ మాఫియా లకు విచ్చలవిడిగా అడవి అప్పచెపుతన్నారు అని అన్నారు . 1అఫ్ 70 యాక్ట్ స యాక్ట్ ప్రకారం గిరిజనులు భూమి ఎవరు కొనుగొల్ చేయి వెళ్ళకూడదు .కానీ కార్పొరేట్ కంపెనీలు యధా స్వేచ్ఛగా ఈ మొత్తం దూసుకుపోతున్నారని ఆయన అన్నారు. మే31 అనకాపల్లి లో జరుగుతున్న రాష్ట్ర మహాసభ చర్చించి నిర్ణయం తీసుకుంటామని. ఈసభ 50 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు నాన్ షెడ్యూల్ గ్రామం లను షెడ్యూల్ ఏరియాలో కలపాలి అని నీరు – అడవి – భూమి (జల్– జంగిల్ – జమీన్)లపై హక్కు మాదే అని మహాసభ లో తీర్మానం చెస్తామని ఆయన అన్నారు ఈ సమావేశంలో మానుకొండ లచ్చుబాబు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, మరియు ఆదివాసి సంఘం నాయకులు ఓనుగుల సీతయ్య,సోమల శ్రీనివాస్,కురిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక సమావేశానికి ఏర్పాట్లు పూర్తి: కౌన్సిలర్లు సహకరించాలి :ఆర్డీవో మల్లి బాబు

ప్రజా భూమి సామర్లకోట,



సామర్లకోట మునిసిపల్ చైర్ పర్సన్ పై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం ప్రత్యేక సమావేశం గురువారం జరగనుండగా దానికి సజావుగా సాగేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు కాకినాడ ఆర్డివో ఎస్ మల్లిబాబు చెప్పారు. బుధవారం సామర్లకోట మున్సిపల్ కార్యాలయానికి ఆయన విచ్చేసి ప్రత్యేక సమావేశం నిర్వహణపై మునిసిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్యతో ఆర్డివో చర్చలు జరిపారు. అయితే ప్రత్యేక సమావేశం విజయవంతానికి కౌన్సిలర్లు సహకరించాలని అవిశ్వాస సమావేశం ప్రత్యేక ప్రిసైడింగ్ అధికారి హెూదాలో ఆర్డివో మల్లిబాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక సమావేశం నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు మునిసిపల్ కౌన్సిల్ లో 32 మంది సభ్యులు ( ఎక్స్ అఫీషియో సభ్యునితో కలిపి) ఉండగా అనారోగ్యం కారణంగా ఒక సభ్యుని మృతి నేపథ్యంలో ఆ స్థానం ఖాళీగా ఉందన్నారు. దీంతో కౌన్సిల్ నందు ఎక్స్ అఫీషియో సభ్యునితో కలిపి 31 మంది సభ్యులు ఉన్నారని ఆయన తెలిపారు. సమావేశం నిర్వహించేందుకు ఎక్స్ అఫీషియో సభ్యునితో కలిపి ఉన్న 31 మంది సభ్యులలో మూడింట రెండొంతుల మంది హాజరైతే గాని కోరం పూర్తి కాదని, మూడింట రెండొంతుల మెజారిటీ సభ్యులు హాజరైతేనే సమావేశం ప్రారంభించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. అదేవిధంగా ఎన్నిక నిర్వహించేందుకు కూడా మూడింట రెండొంతుల మెజారిటీ సభ్యులు ఉండాలని ఆయన వివరించారు. ఇది ఇలావుండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాగా సురేష్ కుమార్, కార్యదర్శి సేపేని సురేష్ లు తమ పార్టీ సభ్యులకు విప్ జారీ చేశారని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నుంచి తెలుగు దేశం పార్టీలోకి వలస వెళ్ళిన కౌన్సిలర్ల పరిస్థితిపై విలేకరులు ప్రశ్నించగా వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలుపొందినందున వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులుగానే పరిగణించడం జరుగుతుందని ఆర్డివో స్పష్టం చేశారు.

## మే 20 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల

ప్రజా భూమి, పెద్దాపురం/పులిమేరు,




కేంద్ర కార్మిక సంఘాలు మరియు సంయుక్త కిసాన్ మోర్చా మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం(%ూూ=జూ%) మరియు అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య(%ూ×ఖీఖ%) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాలలో, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో రైతు కూలీలు, భవన నిర్మాణ కార్మికులతో ప్రచార ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ ఢిల్లీలో గత రైతాంగ ఉద్యమంలో నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ మేరకు రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయలేదని, రాత పూర్వకంగా ఇచ్చిన హామీలేవి కూడా నెరవేర్చలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరియు రైతు పండించిన పంటలకు %ఽ%ం2 కు 50% కలిపి మద్దతు ధర నిర్ణయించాలని దీనిని చట్టం చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ తప్పనిసరిగా అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించాలని కనీస వేతనం రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మిక వ్యవస్థను రద్దు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తదితర డిమాండ్ల కోసం మే 20 న జరగబో వు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను కార్మికులు, కర్షకులు, శ్రమ జీవులు , ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏ ఐ ఎఫ్ టు యు జిల్లా నాయకులు డి నారాయణమూర్తి, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు డి సురేష్, ప్రగతి శీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ గ్రామ కమిటీ నాయకులు వర్దనపు శివాజీ, ముసలి బాబు,బీడిలు నాగేశ్వరరావు,పలివెల సత్తిబాబు, పోశయ్య, రాఘవులు, దాకే నాగరాజు, తదితరులు నాయకత్వం వహించారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి :

### అఖిల భారత కిసాన్ కాంగ్రెస్

ప్రజా భూమి, మండపేట (కోనసీమ)

గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఏడాది పూర్తయిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయక ఘోరంగా విఫలమైందని అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కామన ప్రభాకరరావు ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది కాలం లో కనీసం 10 శాతం హామీలు కూడా కూటమి నాయకులు నెరవేర్చలేకపోయారన్నారు.ఏడాది కాలంలో మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా ఇవ్వాల్సి ఉండగా ఒక్క సిలిండర్ మాత్రమే ఇచ్చారని, అది కూడా కొందరికి ఇవ్వకుండా మొండి చేయి చూపారని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ఏమైందని ప్రశ్నించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకున్నారని, ఇప్పుడు పథకం మాట పూర్తిగా విస్మరించారన్నారు. తల్లికి వందనం ప్రతి బిడ్డకు ఇస్తామన్న నిధులు ఏమయ్యాయని, నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని ,నిరుద్యోగ భఅతి కల్పిస్తామని ప్రభుత్వం నమ్మించి యువత ఓట్లు దక్కించుకున్నారని,వారికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రైతులకు ఏటా ఇస్తామన్న 20 వేల రూపాయల సహాయం మాట ఎవరూ ఎత్తడంలేదని, అటు కేంద్రం లో మోడీ, ఇటు రాష్ట్రం లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ముగ్గురూ ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అరాచక పాలన సాగించిందని ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెడితే ఇప్పుడు వారు వైసీపీ ను మించిన అరాచక పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కామన డిమాండ్ చేశారు.

# విద్యుదాఘాతంతో ఆస్తి నష్టం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని నానెప్ప నగర్ లో బుధవారం విద్యుదాఘాతంతో ఆస్తి నష్టం వాటిలినట్లు బాధితురాలు దిల్షాద్ తెలిపారు. ఇంట్లో విద్యుదాఘాతంతో మంటలు చెలరేగడంతో వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలు వ్యాపించకుండా అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఈ ప్రమాదం కారణంగా దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిలినట్లు బాధితురాలు దిల్షాద్ వాపోయారు.

# బకాయి వేతనాలు చెల్లించండి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘంలో గొల్లపల్లి రిజర్వాయర్ తాగునీటి పథకంలో విధులు నిర్వహిస్తున్న 25 మంది కార్మికులకు బకాయి ఉన్న 5 నెలల వేతనాన్ని వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులును కార్మిక సంఘం నాయకులు కోరారు. బుధవారం ఈ విషయంపై ఏఐటియూసి నాయకులు కమిషనర్ ను కలిసి వినతిని అందించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, హిందూపురం దాహార్తి తీర్చే గొల్లపల్లి నీటి సరఫరా విభాగంలో 25 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరందరూ పగలు, రాత్రి విధులు నిర్వహిస్తూ పట్టణానికి సక్రమంగా నీటిని సరఫరా చేస్తున్నారని చెప్పారు. అయితే వీరికి ప్రతి నెలా చెల్లించాల్సిన వేతనాలు మాత్రం సక్రమంగా చెల్లించక పోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి సరఫరా విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను ఆప్కాస్ లో తీసుకుని ప్రతినెలా వేతనాలు చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి.బాబు, తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, గొల్లపల్లి రిజర్వాయర్ వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంజు, ఉమేష్, రాజు, చంద్రశేఖర్, లోకేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని త్యాగరాజ నగర్ లో మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల నిర్వాహకులు నిర్వహిస్తున్న ఉచిత వేసవి బడి విద్యార్థులకు బుధవారం పాఠ్య పుస్తకాలను ఎంపిడిఓ సరస్వతి పంపిణీ చేశారు. శ్రీ వేంకటేశ్వర మిల్క్ డైరీ యాజమాన్యం కె.అరుణ, సి.వి.నాగం జు సౌజన్యంతో కె. సాయికళ కె. మాళప్ప దంపతులు ఉచిత వేసవిబడి నిర్వహిస్తున్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం విజయవాడ రవి పబ్లికేషన్ అధినేత యం. ఆంజనేయ రావు అచ్చు పుస్తకాలను ఉచితంగా అందించారు. వాటిని స్థానిక ఎంపిడిఓ సరస్వతిచే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ సరస్వతి మాట్లాడుతూ, గత 27 సంవత్సరాలుగా ఉచిత వేసవి బడిని నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యతో పాటు వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ అందిస్తూ, కరాటే , కంప్యూటర్, యోగ, డ్రాయింగ్, చక్కని దస్తూరి, సంగీతం, నృత్యం తదితర విద్యలలో శిక్షణ ఇవ్వడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. వివిధ అంశాలలో సృజనాత్మకను వెలికితీసి వారికి నచ్చిన రంగాల్లో గుర్తింపు ఇవ్వడంతో వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుండడంతో సంతోషిస్తున్నామన్నారు. ఇటువంటి నిస్వార్థ సేవలు అందిస్తున్న వేసవి బడులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో నిర్వాహకులు కె. మాళప్ప, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, బి.యస్. కుమారి, మమత, శిరి, సాయి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణల్లో వాస్తవం లేదు...

## -గ్రామ గొడవలకు రాజకీయాలు చేయడం తగదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

గత రెండు రోజుల క్రితం లేపాక్షి మండలం కోడిపల్లి గ్రామానికి బాబా ఫక్రోద్దీన దంపతులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని, గ్రామంలో జరిగిన చిన్న పాటి ఘర్షణలకు ప్రతి పక్ష పార్టీ మెప్పు కోసం రాజకీయ రంగు పూస్తున్నారని మాజీ సర్పంచ్ నాగరాజు, గ్రామస్తులు శ్రీకాంత్, అరవింద్, శివమ్మలు ఆరోపించారు. ఆదివారం లేపాక్షి మండలం కోడిపల్లి గ్రామానికి చెందిన బాబాఫక్రోద్దీన్ దంపతులతో పాటు కుమారుడు జబీవుల్లాలు తమను టిడిపి నాయకులు బెదరింపులకు పాల్పడుతూ, పోలీసులను అడ్డు పెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. దీనిని ఖండిస్తూ బుధవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో గ్రామస్తులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నాలుగు నెలల క్రితం బాబా ఫుకోద్దీన్ కుమారుడు దాదాఖలందర్ అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో ఎత్తు కెళ్లాడని, ఈ విషయ తెలిసి గ్రామస్తులు వారిని తీసుకొచ్చి ఇరు కుటుంబాలకు నచ్చ జెప్పి ఊరికి తీసుకొచ్చి వారి వారి ఇళ్లకు పంపడం జరిగిందన్నారు. దీనిపై వారు కక్ష కట్టుకుని లేని ఆరోపణలను చేయడంతో పాటు గ్రామంలో నివాసం లేని వారి పేర్లు సైతం ఫిర్యాదుల్లో పేర్కొన్నారని చెప్పారన్నారు. వాస్తవానికి గత 10 నెలల క్రితం మోహర్రం పండుగ సందర్భంగా దాదా ఖలందర్ గ్రామంలో యువకులపై గొడవలకు పాల్పడి కొంత మందిని గాయపర్చినట్లు ఫొటోలు చూపించారు. దీంతో పాటు రమేష్ రెడ్డి అండతో రెచ్చిపోతూ గ్రామంలో ఏలాంటి గొడవలు జరిగిన బాబా ఫక్రోద్దీన కుమారులు ముందు ఉంటారని, ఇప్పటికే వారిపై లేపాక్షి పోలీస్ స్టేషన్ లో పలు కేసులు ఉన్నాయన్నారు. ఇప్పటికే పలుమార్లు పోలీసులు బాబా ఫక్రోద్దీన్ కుమారులకు బైండోవర్ చేశారన్నారు. గ్రామంలో అందరి పై గొడవలు చేసి వాటిని కొంత మంది గ్రామస్తులపై ఆరోపించడంతో పాటు రాజకీయ రంగు పూస్తున్నారన్నారు. వారి గొడవలకు గ్రామస్తులకు ఏలాంటి సంబంధం లేదన్నారు. ఈ సమావేశంలో గ్రామస్తులు బాబురెడ్డి, గంగాధర్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# పట్టణ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి

## -సమీక్షా సమావేశంలో బాలయ్య పీఏ వీరయ్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జులతో కలిసి హిందూపురం పట్టణ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను సచివాలయ ఎమ్యూనిటీ కార్యదర్శులు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య ఎమ్యూనిటీ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ చాంబర్ లో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ సంఘం శ్రీనివాసులుతో కలిసి మున్సిపల్ ఇంజనీయర్లు, ఎమ్యూనిటీ కార్యదర్శులతో పట్టణాభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ, హిందూపురం పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవతో రూ. 92.50 కోట్లు నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. మున్సిపల్ ఇంజనీర్లు, ఎమ్యూనిటీ కార్యదర్శులు వార్డు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని ఆయా వార్డుల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, మురుగు కాలువలు ఇతర అభివృద్ధికి సంబంధించిన నివేదికలను సిద్ధం చేయాలన్నారు. అందరం కలిసి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన పురపాలక సంఘం గా మార్చుదామన్నారు. దీనికోసం ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ప్రతి అధికారి అహర్నిశలూ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపాదనలు సిద్ధం చేయడంలో నిర్లక్ష్యం వహించకుండా రెండు రోజుల్లో సిద్ధం చేసి అందించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్, డిఈ లు వాణి, ఆనందరాజు, ఏఈలు జనార్ధన్, శంకర్, ధీరజ్, ఆయా సచివాలయాల ఎమ్యూనిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ఏ కార్యకర్తను అధిష్టానం మర్చిపోదు

**కార్యకర్తల కోసమే నారా లోకేష్**

**అనంతపురం జిల్లాకు వస్తున్నారు**

**ఈ పర్యటనను విజయవంతం చేద్దాం :**

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**

**ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను**

**పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



ప్రజాభూమి, అనంతపురము

పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను, అలాగే ఇబ్బందులు పడ్డ వారిని పార్టీ ఎప్పటికీ మర్చిపోదని, వారి కోసమే మంత్రి నారా లోకేష్ మూడు రోజులు పాటు అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 16వ తేదీన నారా లోకేష్ నిర్వహించబోయే కార్యకర్తలకు సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఎమ్మెల్యే, కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, శాప్ చైర్మన్ రవి నాయుడు తో పాటు పలువురు టిడిపి కీలక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే సమావేశానికి కార్యకర్తలు ఎంతమంది వస్తారు ఇక్కడ ఎలాంటి ఏర్పాట్లు ఉండాలన్న అంశాల గురించి నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో అనేకమంది కార్యకర్తలు కేసులు ఎదుర్కొన్నారని, అలాగే వివిధ రూపాల్లో ఇబ్బందులు పడ్డారని, వారిని పార్టీ ఎప్పటికీ మర్చిపోదని స్పష్టం చేశారు. వారిని కలవడానికి మంత్రి నారా లోకేష్ జిల్లాకు వస్తున్నారని తెలిపారు. మొదటి రోజు గుంతకల్లు నియోజకవర్గంలో పర్యటన ఉంటుందని, తర్వాత రోజు కూడా గుంతకల్లులో బేతపల్లిలో రెన్యూ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అదే రోజు అనంతపురంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె వివాహానికి హాజరవుతారని, అనంతరం సాయంత్రం ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశం ఉంటుందని వివరించారు. మరుసటి రోజు జేఎన్టీయూ స్నాతకోత్సవంలో మంత్రి లోకేష్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఆరోజు అర్బన్ నియోజకవర్గ పరిధిలో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులను మంత్రి నారా లోకేష్ కలుస్తారని, వారికి గుర్తింపుగా ఒక శ్వేతపత్రం కూడా అందజేస్తారని అన్నారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ, నారా లోకేష్ పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గుంతకల్లు, అనంతపురం నియోజకవర్గాల్లో ఆయన పర్యటన ఉంటుందన్నారు. మూడు రోజుల పాటు ఆయన కార్యకర్తల కోసమే సమయాన్ని వెచ్చిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ స్టేట్ మీడియా కోఆర్డినేటర్ బివి.వెంకటరాముడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభ్యర్థి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, సింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు,టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయు వెంకట నారాయణ, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వడ్డే హరి, వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం శంకుస్థాపనాలకే పరిమితమైంది

**ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాకనే నిధులు వస్తున్నాయి**

**గత 11 నెలల కాలంలో రూ.30 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు చేపట్టాం**

**13వ డివిజన్ లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**



ప్రజాభూమి, అనంతపురము

గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు కేవలం శంకుస్థాపనలు మాత్రమే జరిగాయని ఎక్కడా నిధులు విడుదల కాలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాతే నిధులు వస్తున్నాయని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. బుధవారం 13వ డివిజన్లో సీసీ రోడ్డు, డ్రైనేజీలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 41 లక్షలతో ఇక్కడ 750 మీటర్ల డ్రైనేజీలు, 170 మీటర్ల సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. చాలా రోజులుగా ఈ పనులు పెండింగ్లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు కానీ నిధులు విడుదల చేయలేకపోయారన్నారు. ఇప్పుడు మున్సిపల్ గ్రాంట్లతో ఈ పనులు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 30 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు అనంతపురంలో జరిగాయని రానున్న రెండు నెలల్లో అవి పూర్తవుతాయన్నారు. 30 కోట్ల రూపాయల పనులకు కూడా శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. స్పెషల్ గ్రాండ్ నిధులు తీసుకొచ్చి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న రుద్రంపేట, 80 ఫీట్ రోడ్డు పనులను కూడా తమ పూర్తి చేశామని వివరించారు. డ్రైనేజీ సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరిస్తున్నామన్నారు. మరోవైపు మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కార్పొరేటర్ లాలెప్ప, మాజీ కార్పొరేటర్ రాజారావు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, కడియాల కొండన్న, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర,టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కర్నాటక మద్యం రవాణాను అరికట్టాలి

## -పట్టుబడిన వాహనాలను వేలం పాట నిర్వహించండి

## -అధికారులను ఆదేశించిన ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి చాలా వరకు కర్నాటక సరిహద్దుల్లో ఉందని, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ గట్టి నిఘా ఉంచి కర్నాటక మద్యం రవాణాను అరికట్టాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య స్థానిక అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం అనంతపురం ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్ తో కలిసి నాగమద్దయ్య స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలు త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. అలాగే కల్లు దుకాణాల నుంచి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పంపించాలని, కల్తీ అరికట్టేలా కల్లు అమ్మకందారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేసి, పాత ముద్దాయిలను, అనుమానితులను బైండోవర్ చేయాలని ఆదేశించారు. రెండు అంతకు మించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని సూచించారు. అనంతరం హిందూపురం రూరల్ మండలం తూమకుంట చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగముద్దయ్య పలు రికార్డులను పరిశీలన చేశారు. సిబ్బంది చెక్ పోస్టుకు సరిగా విధులకు హాజరు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సీఐ లక్ష్మి దుర్గయ్యకు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, విధులకు హాజరు కాని సిబ్బందితోపాటు నిర్లక్ష్యంగా వ్యహరించే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

చిలమత్తూరు మండలం టేకులోడు క్రాస్ రోడ్డులో చంద్రప్ప అనే వ్యక్తి, అలాగే హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చె %శీ%దిన గణేష్ అనే వ్యక్తులు కర్ణాటక మద్యం రవాణా చేస్తుండగా వారిని అరెస్ట్ చేసి వారిపై రెండు కేసులు నమోదు చేసినట్లు సిఐ లక్ష్మి దుర్గయ్య తెలిపారు. పట్టుబడిన 245 ప్యాకెట్ల కర్ణాటక మద్యం, ఒక ద్విచక్ర వాహనంను సీజ్ చేసి, నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

ప్రజాభూమి



## అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి :బిజెపి నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న ప్రతి అరటి రైతును ఆదుకోవాలనిబిజెపి నాయకులు శ్రీరాములు, ఉపేంద్ర రెడ్డి, గంగిరెడ్డి, శివ, వెల్డింగ్ రాజాలు కోరారు. ఈ సందర్భంగా బుధవారం పులివెందుల మండలం ఈ కొత్తపల్లి గ్రామ పరిధిలో దెబ్బతిన్న అరటి తోటలను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులను పంటకు ఎంత అయిందని రైతులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం పడిన వర్షాలకు ఈదురుగాలకు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని అన్నారు. పులివెందుల ప్రాంతంలో ఇప్పటివరకు మూడు పర్యాయాలు పెనుగాలులు సంభవించాయన్నారు. సోమవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు ఈ కొత్తపల్లి ప్రాంతంలో భారీ నష్టం వాటిల్లిందన్నారు. ఇందులో బాల వీరాంజనేయులు కు చెందిన సుమారు మూడు వేల అరటి చెట్లు నేల కొరిగాయ న్నారు. దిగుబడి చేతికందే దశలో అరటి రైతులపై ప్రకృతి కన్నెర్ర చేయడం బాధిస్తోందన్నారు. దెబ్బతి న్న ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుం దన్నారు. గతంలో దెబ్బతిన్న అరటి పంట రైతుల కు ఇప్పటికే హెక్టారుకు 30,000 రూపాయల చొప్పున పరిహారం అందిస్తామని కూటమి ప్రభు త్వం ప్రకటించింది అన్నారు. పరిహారం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.నష్టపరిహారంపై సచివాలయ అగ్రికల్చర్ అధికారికి వినత పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. వారు ఉన్నతాధికారులకు పంపించి రైతులకు మేలు జరిగే విధంగా చూస్తారన్నారు.

## సూపర్ సిక్స్ హామీ పథకాలు ఎక్కడ బాబు

### వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిందని, ప్రస్తుతం హామీ లు అమలు చేయడంలో విఫలమైందని వైయస్ఆ ర్సీపి పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి, వైఎస్ఆ ర్సిపి విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, వైఎస్ఆర్సీపీ ఎస్టిసెల్ నియోజకవర్గ అధ్యక్షు డు రాజేష్ లు ప్రశ్నించారు. బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ – 24 గంటల నిరంతర సాగు కరెంట్, బ్యాంకు రుణాల మాఫీ – రైతులు, మహిళా సంఘాలకు రుణ మాఫీ, ఉద్యోగ అవకాశాలు – నిరుద్యోగ భృతి, కొత్త ఉద్యోగాల భర్తీ, ఆరోగ్య సేవలు – ఉచిత వైద్యం, మెరుగైన వైద్య సేవలు, నూతన పింఛన్లు – వృద్ధులు, వికలాంగులకు పెరిగిన మొత్తంతో పింఛన్, నిరుపేదలకు ఇంటి స్థలాలు – గృహ నిర్మాణ ప్రణాళికలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు అన్నారు.కానీ, ప్రస్తుతానికి వీటి పై ఎటువంటి స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో నిరాశ, అసంతృప్తి ఉందన్నారు. కూటమి ప్రభుత్వము హామీలు నెరవేర్చని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఎండగడతామని వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో వైసీపీ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలోరిచ్ కిడ్ సినిమా షూటింగ్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోరిచ్ కిడ్ సినిమా షూటింగ్ జరుగుతుండడంతో ప్రజలు సినిమా షూటింగ్ చూసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజు నాథ్ రెడ్డి (బుల్ రెడ్డి) ఈ రిచ్ కిడ్ సినిమాలో మెయిన్ లీడ్ లో నటిస్తున్నాడు. డైరెక్టర్ లుగా షఫీ, అనిల్, కెమెరామెన్ మల్లి,ధర్మ ల ఆధ్వర్యం లో ఈ సినిమా చిత్రీకరిస్తున్నారు. బుధవారం ఈ సినిమాలోని సన్నివేశంలో భాగంగా ఫైట్ సీన్లు అదరగొట్టారు. ఈ సందర్భంగా మంజునాథ రెడ్డి ( బుల్ రెడ్డి) మాట్లాడుతూ గతంలో మా ఊరి సినిమా పులివెందుల నియోజకవర్గంలోనే తీసి ఆ సినిమాకు మంచి పేరు వచ్చింది అన్నారు. ఇప్పు డు రిచ్ కిడ్ సినిమా పూర్తి అయిపోయిందన్నారు. తొందర్లోనే ఈ సినిమాను రిలీజ్ చేయడం జరుగు తుందన్నారు. ఈ సినిమాలో ప్రత్యేక సన్నివేశంలో రాజక్కగా విలన్ క్యారెక్టర్ పులివెందుల బిడ్డ అమ్ములు నటించారు. అమ్ములుకు ఇచ్చిన క్యారెక్టర్ ఆమె అదరగొట్టిందన్నారు. పులివెందుల ప్రాంతంలో ఎంతోమంది కళాకారులు ఉన్నారన్నారు. వారందరి కలలు బైటికి తీయడమే లక్ష్యంగా సినిమాలు తీస్తున్న అన్నారు. తొందరలోనే మరొక సినిమా తీయబోతున్నట్లు ఆయన తెలిపారు. టీమ్ మెంబర్లుగా వినయ్,జయపాల్,ఖాసీం లు ఉన్నా రన్నారు. ఈ సినిమాలో రైతుబిడ్డ హరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పఠాన్, రాఘవేంద్రారెడ్డి, మురళి, మురళీధర్ తదితరులు నటిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు చైర్మన్ పాటూరు గంగిరెడ్డి కి ఘనంగా సన్మానం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు చైర్మన్ ఒంటిమిట్ట బిజెపి మాజీ అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి కి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో ఘనంగా సన్మానం జరిగింది ఈ సన్మానం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రమంత్రి సత్య కుమార్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాబోతు రమేష్ నాయుడు చేతుల మీదుగా ఈ సన్మానం జరిగింది ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తనకు సన్మానం జరగడం సంతోషకరమన్నారు సోమశిల వెంకట జనాల నుండి ఒంటిమిట్ట చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా గతంలో చేసిన పైపులైను పనులు నాసిరకం కారణంగా ఒంటిమిట్ట చెరువుకు నీరు అందడం లేదని ఆరోపించారు ఒంటిమిట్ట చెరువు పైపులైన్ పనులు పునరుద్ధరించడానికి నిధులు మంజూరు చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఏడాది గడుస్తున్న అమలు చేయలేదు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా

ప్రజాభూమి, పెండ్లిమర్రి



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం చాలా దారుణమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా పని చేసే కూలీలకు కనీస వేతనం ప్రభుత్వం ప్రకటించాలని అన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉన్న ప్రధాన కార్యాలను అమరావతికి తరలిస్తే రాయలసీమ ప్రాంతంలో ఉన్న జిల్లాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా అమలు అయ్యేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలలో ఉన్న యువతకు ఉపాధి కల్పించి రాయలసీమ ప్రాంతంలో ఉన్న జిల్లాలను అభివృద్ధి చేయాలన్నారు.

## ఉపాధి హామీ పనులలో అవకతవకలు: ముఖ్యమంత్రికి లేఖ రాసిన ఎంపీ

ప్రజాభూమి, పులివెందుల



ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరుగుతు న్నాయి, పక్కా ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్ కి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి బుధవారం లేఖ వ్రాశారు.ఈ లేఖలో వైయస్ఆర్ కడప జిల్లాతో పాటు, ఆంధ్రప్రదేశ్ అంత పెద్ద ఎత్తున ఉపాధి పనుల్లో అక్రమాలు జరుగుతున్నా యి అని పేర్కొన్నారు.చేయని పనులకు బిల్లులు చేసుకుంటున్నారు అని తెలిపారు.విదేశాల్లో ఉన్న వారిని సైతం మస్టర్లలో చూపుతున్నారు అన్నారు.ఫేక్ జాబ్ కార్డులు సృష్టించి అక్రమంగా నిధులు కాజేస్తున్నారు అన్నారు.చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ ఉద్దేశమే దెబ్బతింటోంది అన్నారు.వెంటనే అక్రమాలపై కమిటీ వేసి విచారణ చేపట్టాలి లేఖలో కోరారు.నిధులు పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతూ అసలు లబ్ధిదారులు నష్టపోతున్నారు అని పేర్కొ న్నారు.పేద వాడికి చట్టప్రకారం అందాల్సిన ఉపాధికి గండి కొడుతున్నారు అన్నారు.వెంటనే ప్రభుత్వం కల్పించుకుని అక్రమాలను నిగ్గు నేను కాల్చిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని గుంత బజార్, పార్నపల్లి రోడ్డు తదితర ప్రాంతాలలో డ్రైనేజ్ సమస్యలు నెలకొన్నాయని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి దృష్టికి ప్రజలు తేవడంతో బుధవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్ లు డ్రైనేజ్ సమ స్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో సమస్యలను ఎప్పటిక ప్పుడే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజల కూడా డ్రైనేజీలలో ఏవి పడితే అవి వేయ రాదన్నారు. కొంతమంది డ్రైనేజీలపై మూతలు తెరిచి పెడుతున్నారని ఇళ్లలోని చెత్తాచెదారాలు అందులో వేయడం జరుగుతుందన్నారు. అలా వేయడం వల్ల పైపులలో అడ్డపడి నీళ్లు పోకుండా పైకి రావడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీకి ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాదర్ బాషా, రవికుమార్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ వ్యవసాయంపై ఆసక్తి ఉన్నరైతులను ఎంపిక చేయండి.ఎంపీడీవో ముకుందారెడ్డి

ప్రజాభూమి ముద్దనూరు



ఆర్టికల్చర్ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి ఎంపిక చేయాలని ఎంపీడీవో ముకుందా రెడ్డి పేర్కొన్నారు న్నారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం హార్టికల్చర్ ఉపాధి సిబ్బంది సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆర్టికల్చర్ వ్యవసాయం పై ఆసక్తి ఉన్న రైతులను గుర్తిస్తూ వారిని ప్రోత్సహిస్తూ, ప్రభుత్వం నుండి వచ్చే సదుపాయాల వివరించాలన్నారు, ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా, 5 ఎకరాలు పైబడి ఉన్నవారికి ఆర్టికల్చర్ కార్యాలయం ద్వారా ప్రభుత్వ సదుపాయాలు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్నవారు సంబంధిత సచివాలయాల్లో గాని, హార్టికల్చర్ అధికారులకు గాని దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు

## శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవం

### స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, తులసిమ్మ దంపతులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :





పోరుమామిళ్ల రంగసముద్రం పంచాయతీలోని టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మరియు గోవిందమాంబ వారి దేవాలయ దేశము వార్షికోత్సవం పురస్కరించుకుని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసిమ్మ పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, రంగసముద్రం వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, జగన్మోహన్ ఆచారి, శ్రీనివాసులు ఆచారి, బాలుడు ఆచారి, ఆలయ కమిటీ సభ్యులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హార్టికల్చర్ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులను ఎంపిక చేయండి. ఎంపీడీవో ముకుందారెడ్డి. ప్రజాభూమి ముద్దనూరు ఆర్టికల్చర్ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి ఎంపిక చేయాలని ఎంపీడీవో ముకుందా రెడ్డి పేర్కొన్నారు న్నారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం హార్టికల్చర్ ఉపాధి సిబ్బంది సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆర్టికల్చర్ వ్యవసాయం పై ఆసక్తి ఉన్న రైతులను గుర్తిస్తూ వారిని ప్రోత్సహిస్తూ, ప్రభుత్వం నుండి వచ్చే సదుపాయాల వివరించాలన్నారు, ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా, 5 ఎకరాలు పైబడి ఉన్నవారికి ఆర్టికల్చర్ కార్యాలయం ద్వారా ప్రభుత్వ సదుపాయాలు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్నవారు సంబంధిత సచివాలయాల్లో గాని, హార్టికల్చర్ అధికారులకు గాని దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు

## విద్యార్థుల మృతి బాధాకరం!

### విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

### -ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



సరదాగా ఈతకు వెళ్లి చెరువులో మునిగి ఐదు మంది విద్యార్థులు చనిపోవడం బాధాకరమని,వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి కోరారు.బుధవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రమణారెడ్డి మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు ఉన్న కన్నబిడ్డలను పోగొట్టుకుని శోకసంద్రంలో మునిగిన ఆ కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం తక్షణ సాయం ప్రకటించాలన్నారు.ప్రమాదంలో చనిపోయిన చరణ్,పార్థు,హర్ష, దీక్షిత్,తరుణ్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ20లక్షలు తక్షణ సాయంగా అందించాలన్నారు. ఆయా కుటుంబాలలోని మిగిలిన పిల్లలను ఉన్నత చదువులు చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు.వేసవి శెలవులలో తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడికి వెళుతున్నారు?ఎవరితో వెళుతున్నారు?ఎలా వెళుతున్నారు? అనే విషయాలను గమనిస్తూ పిల్లలను క్రమశిక్షణతో మెలిగేటట్లు చూడవలసిన బాధ్యతను గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి యేటా వేసవిశెలవులలో ఇలాంటి దుర్ఘటనల కారణంగా అభశుభం తెలియని చాలామంది పిల్లల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. ప్రభుత్వం కూడా ఇలాంటి గ్రామాలకు సమీపంలో ఉండే చెరువులపై ప్రత్యేకదృష్టి సారించి,చెరువుల చుట్టూ ముళ్లకంచె లేదా కాపలా మనిషిని పెట్టడం లాంటి రక్షణ చర్యలు చేపట్టే ఆలోచన చేయాలన్నారు.

## దళితుడిపై చెప్పుతో దాడి..!

### ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



నీకు ఎంత ధైర్యముంటే నాపై, నా కుమారులపై పోలీసులకు పిర్యాదు చేస్తావా అంటూ బైక్ పై వెళ్తున్న పోరుమామిళ్ళ పుల్లయ్య అనేవ్యక్తి ని ఆపి అగ్రకులానికిచెందిన దాదిబోయిన కొండమ్మ అనే మహిళా చెప్పుతో, గోళంతో దాడిచేసి, కులంపేరుతో దూషించి బండబూతులు తిట్టిన కొండమ్మ పై వెంటనే ఎస్సి, ఎస్టీఅట్రాసిటీ, అంతం చేసే కుట్రగా గుర్తించి కేసు నమోదు చేయాలని దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగిపో గు నారాయణ, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్రఉపాధ్యక్షుడు మొలకగురయ్య, పోరుమామిళ్ళ కిషోర్ లు డిమాం డ్ చేశారు.ఆయన పోరుమామిళ్ళ పట్టణంలో వారు మీడియా సమావే శంలో మాట్లాడుతూపోరుమామిళ్ల మండలం, రంగసముద్రం గ్రామపంచాయతి లోనిగురప్పగారిపల్లిదళిత కాలనీకి పోరుమామిళ్ల పుల్లయ్య ఊరిపైభాగంలోజరుగుతున్నజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని దగ్గర ఆయన భార్య వసంత ను బైక్ తీసుకెళ్లి వదిలి పెట్టి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలోశ్రీమద్దిమాను గురప్ప స్వామీఆలయానికివెళ్ళే ప్రదాన రహదారిలోని ఆదిబోయిన శేఖర్ పొలం దగ్గర బుధవారం ఉదయం 8.45గంటలపుల్లయ్యబైక్ ను అడ్డగించి నాపైన,నా కొడుకు పైనపోలీసులకు పిర్యాదుచేస్తావా..? నీకుఎంతదైర్యం అంటూమాదిగకులం పేరుతో దూషించిబండ బూతులు తిడుతూ నిన్ను చంపితే నీకు అడ్డు ఎవరొస్తారని,చెప్పుతో,గోలంతోఇష్ట మొచ్చినట్లుకొట్టిమెడట్టిచొక్కాపట్టు కొని ఈడ్చి భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. అగ్రకులానికిచెందిన మహిళకావడంతో మిఅనలేకఉండిపోయారన్నారు.దాదిబోయిన కొండమ్మపై ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొనిపుల్లయ్యకు,వారికుటుంబసభ్యులకు ప్రాణరక్షణ కల్పించాలని కోరారు.ఈమేరకు పొరుమామిళ్ళ పోలీసు స్టేషన్లో పిర్యాదు చేశామ న్నారు.లేనిపక్షంలోపెద్దఎత్తునఆందోళన కార్యక్రమాలు చేపడతామని వాచ్చరించారు.

## వేడి గాలులు పట్ల అప్రమత్తత, అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారముగా స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణ ఆంధ్ర, కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వేడిగాలుల పట్ల అప్రమత్తత, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాళ్లపల్లి పీహెచ్సీ ఆరోగ్య అధికారి షఫీఉన్నిషా బేగం మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ఫలితంగా ప్రపంచ ఉష్ణోగ్రతలు, వేడి గాలుల ప్రభావం అధికంగా ఉండుట వలన, మానవ ఆరోగ్యం మీద దుష్ఫలితాలు అధికంగా ఉంటాయి. ఈ వేడి గాలుల వలన శరీరము పై ఒత్తిడి పెరిగి శ్వాసకోశ, హృదయ సంబంధిత వ్యాధులు, మధుమేహం, మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాలు అధికంగా ఉంటాయి. కొన్ని సందర్భాలలో ఈ సమస్యలు ప్రాణాంతకంగా మారుతాయి. కావున ప్రతి ఒక్కరు అధిక మోతాదులో కనీసము మూడు నుండి ఐదు లీటర్ల నీటిని త్రాగడం, తెల్లని దుస్తులు ధరించడం, ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఇంటిలో నివాసం చేయడం, హీట్ స్ట్రోక్స్ వచ్చినప్పుడు ప్రాథమిక చికిత్స పట్ల అవగాహన కలిగి ఉండడం మనందరి బాధ్యత. అవసరమైన సమయంలో ఓఆర్ఎస్ పాకెట్స్ ను నీటిలో కలుపుకొని తాగడం మేలుకరంగా ఉంటుంది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వేంపల్లి లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు సమీప గ్రామాల వారికి ఈ విషయాల మీద అవగాహన కలిగించవలసిన బాధ్యత మీ అందరి మీద ఉన్నదని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను, విద్యార్థులను ఉత్తేజితం చేశారు. అనంతరం విద్యార్థులకు ఓఆర్ఎస్ పాకెట్స్ ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవానికి హాజరు అయిన మాజీ ఎమ్మెల్యే అన్నా

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం పట్నంలోని శ్రీనివాస కళ్యాణమండపం నందు మండ్ల రామాంజనేయులు, మల్లేశ్వరి కుమారుడు వివాహ మహోత్సవా నికిహాజరు అయినూతనవధూ వరులుఅయిన వెంకట సాయితేజ,హైమా.వతి నీ ఆశీర్వదించిన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు ,మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను ఏ నిబంధన ప్రకారం తొలగించారు

## ఉర్దూ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పి.వాహిద్ ఖాన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రస్తుతం జరుగుతు న్న రేషనలైజేషన్లో భాగంగా ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను ఏ నిబంధనల ప్రకారం తొలగించారని ఉర్దూ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పి.వాహిద్ ఖాన్ మీడియా సమావేశం లో మరియు గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ కి ప్రశ్నించారు. ప్రకాశం జిల్లాలో 42 ఉపాధ్యాయ పోస్టులను సర్ ప్లస్ గా చూపించి రేషనల్ రేషన్ ద్వారా తొలగించారు. దీనికి సంబంధించిన నియమ నిబంధనలను వివరణాత్మకంగా లిఖితపూర్వకంగా ఇవ్వవలసిందిగా అధికారులను కోరారు. అదేవిధంగా దశాబ్దాల నుండి కొనసాగుతున్న ఉర్దూ సెక్షన్ పోస్టులను ఎలా తొలగించారు. ముస్లిం మైనారిటీ విద్యార్థులు ఉర్దూ నేర్చుకోవలసిన అవసరం లేదా. మైనర్ మీడియా పోస్టులను తొలగించడం పూర్తిగానిబంధనలకు విరుద్ధం. ఎంఈఓ లునిబంధనలను తుంగలో తొక్కి ఈ ఉర్దూపోస్టులను తొలగించారు. అక్కడ చదివే ఉర్దూ విద్యార్థుల పరిస్థితిఅగమ్యగోచరం. తర్లుపాడు మండలంలోని ఉర్దూ పాఠశాలల్లో ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను తొలగించి అక్కడ తెలుగు ఉపాధ్యాయులను నియమించారు. మన రాష్ట్రంలో ఉర్దూ రెండవ అధికార భాషగా ఉంది. ఉర్దూ భాష నేర్చుకోవడం మైనారిటీలు మరియు ఇతర ఉర్దూ భాషాభిమానుల వాళ్ళ హక్కు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాళ్లు నిబంధనలకు విరుద్ధంగా చేసిన ఈ ప్రక్రియను సవరించి ఉర్దూ పోస్టుల యధాతథంగా కొనసాగించాలని పత్రికా ముఖంగా కోరుతున్నాము. లేకపోతే విద్యాశాఖ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఈరోజు జరిగిన గ్రీవెన్స్ లో మార్కాపురం సబ్ కలెక్టర్ కి ఈ ఉర్దూ స్కూళ్ళ పోస్టుల విషయమై అర్జీ సమర్పించడం జరిగింది. దీనిపై సబ్ కలెక్టర్ స్పందిస్తూ త్వరలో ఎంఈఓ లతో సమావేశం ఏర్పాటు చేస్తామని వీలైనంత త్వరగా ఈ ఉర్దూస్కూల్లోసమస్యనుపరి ష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పి వహీద్ ఖాన్ .ఖలీలుల్లా ఖాన్ ఐడియల్ యూత్ మూమెంట్ సొసైటీ ( ఐవైఎం ) జిల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ మార్కాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు డాక్టర్ షేక్ మౌలాలి సిపిఎం ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ మరియు ఇతర ఉర్దూ భాషాభిమానులు పాల్గొన్నారు

## ఉపాధిహామీపనులలో పారదర్శ కత పాటించండి ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంశాననసభ్యులుకందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా డ్వామా పిడి నాలుగు మండలాల ఏపీవోలు, ఈసీలు, టి ఏ లు, సి ఓ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ వాసనల నుండి కొందరు అధికారులు బయటకు రాలేదని తక్షణమే తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని వారికి సూచించారు.డ్వామా ఉద్యోగులు అత్యంత పారదర్శకతతో గ్రామాల్లో పనిచేయాలని , ప్రజలకు సాధ్యమైనంత ఎక్కువ రోజులు పని దినాలు కల్పించాలని సూచించారు.ఉపాధి హామీ పనులలో మార్కాపురం నియోజకవర్గాన్ని జిల్లాలోని మొదటి స్థానం లో ఉండే విధంగా ఉద్యోగులు కృషి చేయాలని వారికి సూచించారు.

## సమిష్టి కృషి తో 1600 మంది ఉపాధి సాధన :


## ఎంబీయూ ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు ..

ప్రజా భూమి,చంద్రగిరి:

యాజమాన్యం అధ్యాపక బృందం తల్లిదండ్రులు విద్యార్థుల సమిష్టి కృషితో 1600 మంది ఉపాధి సాధించటం ఎంతో గర్వంగా ఉందని ఎం బి యు ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు అన్నారు. చంద్రగిరి మండలం ,ఎరంగంపేట సమీపంలోని మోహన్ బాబువిశ్వవిద్యాలయంలో బుధవారం ఘనంగా

సాధకుల దినోత్సవం(అచ్చువర్స్ డే)ను నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి అతిథులకు పేరుపేరునా స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాద సన్నిధిలో శ్రీ విద్యానికేతన్ పాఠశాలగా ప్రారంభమై మోహన్ బాబు విశ్వవిద్యాలయం స్థాయికి అభివృద్ధి చెందడం ఎంతో సంతోషకరమన్నారు.రాష్ట్రం నుంచే కాక దేశ విదేశాల నుంచి విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసించడం కోసం వస్తున్నట్లు వివరించారు.మోహన్ బాబువిశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులలో చదువుకున్న వారు క్యాంపస్ లోజరిగే వివిధ కంపెనీ జాబ్ మేళాలలో ఉద్యోగ అవకాశాలు పొందటం విశ్వ విద్యాలయం యొక్క ఘనతకు మారుపేరు అన్నారు.టాలెంట్ ఎక్విజేషన్ ఏటి అండ్ టి రీజినల్ లీడర్ పద్మజా సాయిరాం మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వివిధ కోర్సులు కలిగిన విశ్వవిద్యాలయం ఉండటం విద్యార్థుల అదృష్టంగా భావించవచ్చు అన్నారు. విశ్వవిద్యాలయ యాజమాన్య కృషి ఫలితంగా 160 వివిధ ప్రముఖ కంపెనీలలో మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో చదివిన 1600 మంది ఉద్యోగ అవకాశాలు పొందటం ఎంత గొప్ప విషయం అన్నారు. ఎల్టిఐ మైండ్ ట్రీ ప్రిన్సిపాల్ డైరెక్టర్ హరి విశ్వనాథన్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సౌకర్యాలు కల్పించడం సామాన్యమైన విషయం కాదన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందేందుకు కృషి చేస్తున్న యాజమాన్యానికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. ఈ క్రమంలోనే నేస్కం డైరెక్టర్ ఉదయ శంకర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో చదివి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న వారిని సన్మానించి మెమెంటోలు అందించారు.సమావేశంలో పాల్గొన్న అందరికీ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య సారథి వోట్ అఫ్ థాంక్స్ తెలియజేశారు.

ఇండోర్ స్టేడియం నుంచి ఎం బ్లాక్ వరకు విద్యార్థులు సాంప్రదాయ బ్యాండ్ మేళాలతో పుష్ప వర్షం కురిపిస్తూ, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలోవిశ్వవిద్యాలయంలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు,డీన్లు, శాఖాధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







## 17 నుండి 19 వరకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక వసంతోత్సవాలు..!

### 18న స్వర్ణ రథోత్సవం..

ప్రజాభూమి, చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక వసంతోత్సవాలు మే 17 నుండి 19వ తేదీ వరకు జరుగనున్నాయి. మే 18న సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు స్వర్ణ రథంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు.ఉత్సవర్లను ఆలయంలోని వసంత మండపానికి వేంచేపు చేసి ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్ సేవ, వీధి ఉత్సవం నిర్వహిస్తారు. తొలి రెండు రోజులు శ్రీవారు ఉభయనాంచారులతో కలిసి వసంతోత్సవంలో పాల్గొంటారు. చివరి రోజు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి, శ్రీ సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తి, శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామివారి ఉత్సవమూర్తులను వేంచేపుగా తీసుకొచ్చి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం, ఆస్థానం నిర్వహిస్తారు.వసంత రుతువులో లభించే పుష్పాలు, ఫలాలను సమర్పించి స్వామివారి దివ్యానుగ్రహం పొందడమే ఈ వసంతోత్సవం అంతరార్థం అని అర్చకులు తెలిపారు.ఈ సందర్భంగా మే 17 నుండి 19వ తేదీ వరకు ఆలయంలో కల్యాణోత్సవం ఆర్జిత సేవను టిటిడి రద్దు చేసింది.

## స్విమ్స్ లో మరింత ఉన్నతంగా వైద్య సేవలు- టిటిడి ఛైర్మెన్ బీ ఆర్ నాయుడు..!

ప్రజాభూమి, చంద్రగిరి: (తిరుపతి)



తిరుపతి స్విమ్స్ లో మరింత ఉన్నతంగా వైద్యసేవలు అందిస్తామని టిటిడి ఛైర్మెన్ బీ ఆర్ నాయుడు తెలిపారు. టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు అద్యక్షతన స్విమ్స్ సమావేశ మందిరంలో బుధవారం జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ స్విమ్స్ లో మరింత ఉన్నతంగా సేవలు అందించేందుకు గత మూడు నెలల నుండి మాజీ టిటిడి ఈవో ఐ వి సుబ్బారావు అధ్యక్షతన వేసిన ప్రత్యేక ఎక్స్ ఫర్ట్ కమిటీ అధ్యయనం చేసి నివేదికను సమర్పించిందన్నారు. ఈ నివేదికలో మౌళిక సదుపాయాలు, మానవ వనరులు, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ పనులు, మరింత ఉన్నతంగా వైద్య సేవలు అందించేందుకు వైద్య నిపుణుల సేవలు, నిధుల సేకరణ తదితర అంశాలపై నివేదిక సమర్పించిందన్నారు. ఎక్స్ ఫర్ట్ కమిటీ నివేదికపై టిటిడి బోర్డులో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. స్విమ్స్ అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇస్తున్న ఎక్స్ ఫర్ట్ కమిటీ ఛైర్మెన్ డా. ఐ.వి. సుబ్బారావు, ఇతర సభ్యులను టిటిడి ఛైర్మెన్ కోరారు.ఈ సందర్భంగా టిటిడి ఈవో జె. శ్యామల రావు మాట్లాడుతూ, స్విమ్స్ చాలా ప్రతిష్టాకమైనదని, 2021లో టిటిడిలోకి స్విమ్స్ ను అప్పగించారని, స్విమ్స్ కి టిటిడి నుండి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని, సంవత్సరానికి రూ. 60 కోట్ల గ్రాంట్ తో పాటు ఎంప్లాయ్ హెల్క్ స్కీం, ప్రాణదాన ట్రస్ట్ , వివిధ రకాల ట్రస్ట్ ల ద్వారా సుమారు రూ. 100 కోట్లుకు పైగా సపోర్ట్ చేస్తున్నామని అన్నారు. స్విమ్స్ అనేది పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్థాపించబడిందని, సంవత్సరానికి 18,000 సర్జనీలు, దాదాపు 4. 50 లక్షలుకు పైగా ఔట్ పేసెంట్లు, 47 వేల ఇన్ పేసెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని, ఇందులో పేదలే అత్యధికంగా ఉన్నారని తెలిపారు. స్విమ్స్ లో భవిష్యత్ తరాలకు సరిపడేలా ప్లాన్ ప్రకారం నూతన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని, అంకాలజీ , చిన్న పిల్లల హెల్త్ కోసం నిర్మాణాలు జరుగుతున్నా యన్నారు, అంకాలజీని లెవన్ వన్ సెక్టార్ గా తీసుకెళ్లేందుకు , స్విమ్స్ లో ఫ్యాకల్టీ సమస్య, మానవ వనరులు, మౌళిక సదుపాయాల కల్పన, నిర్మాణాలు, నిధుల సమీకరణ, స్వచ్ఛంగా వచ్చే నిపుణులైన వైద్యుల సేవలు తదితర అంశాలు, సమస్యల పరిష్కారం కేసం ఎక్స్ ఫర్ట్ కమిటీ వేశారని, ఈ కమిటీ ఇచ్చిన నివేదికపై జనరల్ కౌన్సిల్ చర్చించామన్నారు.

అంతకుముందు టిటిడికి అనుబంధంగా ఉన్న స్విమ్స్ లోని అత్యాధునిక వైద్య పరికరాలతో నిర్మితమవుతున్న క్యాన్సర్ భవనాన్ని టిటిడి ఛైర్మెన్ పరిశీలించారు. 391 పడకలు గల నూతన క్యాన్సర్ భవనాన్ని, అందులోని 5 ఆపరేషన్ థియేటర్లను, పరికరాలను పరిశీలించారు. స్విమ్స్ కార్డియో థొరాసిక్ విభాగంలో శస్త్ర విభాగంలో చికిత్స పొందుతున్న కర్నూలు జిల్లా మంత్రాలయంకు చెందిన అన్నాభాయ్ (24 సంవత్సరాలు), ప్రకాశం జిల్లా రామాయపాలెం గ్రామానికి చెందిన బి. బన్సికా (2 సంవత్సరాలు) ఆరోగ్యం, అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నెల్లూరు జిల్లా కలిగిరి, కడప జిల్లా ఓబుళవారిపల్లి, చిత్తూరు జిల్లా పాలసముద్రం, తిరుపతి జిల్లా కాళహస్తి ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ రకాల రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎక్స్ ఫర్ట్ కమిటీ ఛైర్మన్ డా.ఐ.వి.సుబ్బారావు, సభ్యులు డా. జెఎస్ఎన్ మూర్తి, తేజోమూర్తుల రామోజీ, డా. చెన్నంశెట్టి విజయ్ కుమార్, స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్వీ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ ఎన్. సదాశివరావు, జేఈవో వి. వీరబ్రహ్మాం, సీఈ సత్యనారాయణ హాజరుకాగా వర్చువల్ గా హెల్త్ స్పెషల్ సిఎస్ ఎం.టి. కృష్ణబాబు, టిటిడి బోర్డు మెంబర్ సుచిత్రా ఎల్లా, ఎండోమెంట్ సెక్రటరీ వినయ్ చంద్ తదితరులు హాజరయ్యారు.

## రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రణాళిక మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కృషే

**మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక టిడిపి నాయకులు చావక బారు ఆరోపణలు**

**విగ్రహాల ఏర్పాటుపై ఉన్న శ్రద్ధ ప్రజల అభివృద్ధిపై కూటమి నాయకులకు లేదు**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వింగ్ చైర్మన్ మజ్జి అప్పారావు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



గోదావరి రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రణాళిక మాజీ ఎంపీ భారత్ రామ్ కృషి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వింగ్ చైర్మన్ మజ్జి అప్పారావు అన్నారు. బుధవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చుట్టూ తిరిగే భజనపరులు మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ రాజమండ్రి అభివృద్ధి చేయలేదని విమర్శిస్తున్నారని అన్నారు. మాజీ ఎంపీ భరత్ రామ్ శంకుస్థాపనలు చేసిన పనులకే రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తిరిగి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని అన్నారు. రూ 70 కోట్లతో రివర్ ఫ్రంట్ అభివృద్ధి కి మాజీ ఎంపీ భరత్ రామ్ ప్రణాళిక సిద్ధం చేసి, రూ 22 కోట్లతో శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. అయితే రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రూ 8 కోట్లతో తిరిగి శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. రూ 22 కోట్లు లో మిగిలిన రూ 14 కోట్లు ఏమయ్యాయి అని ప్రశ్నించారు.బీ.పీ.ఎస్ క్రింద రూ 22 కోట్లు, ఎల్.ఆర్.ఎస్ క్రింద రూ 20 కోట్లు మంజూరు కావాలని అన్నారు. అలాగే జనరల్ ఫండ్స్ కింద రూ 14 కోట్లు, రుడా ఫ్రండ్స్ క్రింద రూ 14 కోట్లు మంజూరు కావాలని, మొత్తం రూ 70 కోట్లతో రివర్ ఫ్రంట్ అభివృద్ధి కి ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధి పేరుతో కూటమి ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందని విమర్శించారు. 10వ వార్డులో బీసీ నాయకుల విగ్రహాల ఏర్పాటుపై రాజకీయం చేయడం తగదని పేర్కొన్నారు. బీసీ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడం పై తాము వ్యతిరేకం కాదని, వి ఎల్ పురం జంక్షన్ 5 రోడ్ల కూడలి అని, ఒకవైపు విఎల్ పురం, మరోవైపు ఆల్ బ్యాంక్ కాలనీ లతోపాటు, ఉన్నాయన్నారు.గతంలో సుప్రీంకోర్టు ప్రజలకు ఇబ్బంది లేకుండా రాజకీయ నాయకుల విగ్రహాలు పార్కుల్లోనూ, ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేయాలంటూ తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. నగరం విస్తరిస్తున్న దృష్ట్యా వచ్చేది పుష్కరాలు కావడం వలన రోడ్డు రద్దీ పెరుగుతుందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. టిడిపి నాయకులు ముసిని బాబురావు సొంత స్థలంలో విగ్రహాలు ఏర్పాటు చేస్తే ముందుగా బౌండరీ వెయ్యాలని సూచించారు. మార్గాన్ని భరత్ రామ్ తాతగారి విగ్రహాన్ని మార్గాన్ని ఎస్టేట్లో ఆయన సొంత స్థలంలో ఏర్పాటు చేశారని, దానికి ఎవరి అభ్యంతరం లేదని అన్నారు. దివంగత మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడి విగ్రహం, బొబ్బిలి పులిగా ప్రసిద్ధి చెందిన తాండ్ర పాపారాయుడి విగ్రహం విగ్రహాల ఏర్పాటు చేయడం పట్ల తమకు అభ్యంతరం లేదని అన్నారు. విగ్రహాల ఏర్పాటును మాజీ ఎంపీ భరత్ రామ్, అడ్డుకుంటున్నారంటూ టిడిపి నాయకుల చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. గౌతమి సూపర్ బజార్ ను అధికార పార్టీ అండదండలతో అక్రమంగా నిర్మాణం చేపట్టారని దీనిపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల చరిత్రలో రాజమండ్రి పార్లమెంట్ స్థానానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన మార్గాని భరత్ రామ్ 1 లక్ష 22 వేల అత్యధిక మెజార్టీతో గెలుపొందారని అన్నారు. ఆయన హయంలో రాజమండ్రి అభివృద్ధి జరిగిందని అన్నారు. గతంలో అనేకమంది రాజమండ్రి ఎమ్మెల్యేగా చేసినప్పటికీ నగరం అభివృద్ధి జరగలేదని అన్నారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ గోదావరి ఒడ్డున ఉన్న పూలే విగ్రహం వద్ద సుందరీకరణ చేయడంతో పాటు, రూ 4 కోట్లతో పూలే, అంబేద్కర్ భవనం ఏర్పాటు చేశారని అన్నారు. అలాగే ఎస్సీల కోసం క్వారీ మార్కెట్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. బీసీలకు 1000 గజాల స్థలం కేటాయించారని అన్నారు. బీసీ కులానికి చెందిన 6 మందికి చైర్మన్ పదవులు వచ్చేలా చేశారని, అలాగే 40 మందికి డైరెక్టర్ పదవులు ఇప్పించారని వివరించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన 18 కులాలకు భవనాల నిర్మించేందుకు స్థలాల కేటాయించి , నిధులు కేటాయించారని తెలిపారు. ప్రజలలో మార్గాని భరత్ రామ్ కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక టిడిపి నాయకులు చౌకబారు ఆరోపణ చేస్తున్నారని విమర్శించారు. భరత్ రామ్ పుట్టినరోజు వేడుకలను ప్రజలు వాడ వాడల ఘనంగా నిర్వహించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మున్సిపల్ అధికారులతో ఫ్లెక్సీలు తీయించడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకులు సప్ప ఆదినారాయణ మాట్లాడుతూ కూటమి నాయకుల పనితీరు ప్రతిపక్ష నాయకుడు మార్గాని భరత్ రామ్ ను టార్గెట్ చేసి విమర్శిస్తున్నారని అన్నారు. ప్రతి విషయాన్ని భూతద్దంలో చూపి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు భరత్ రామ్ రాజమండ్రి ఎంపీగా గెలుపొందిన తర్వాతే నగరం అభివృద్ధి జరిగిందని వివరించారు. బీసీలలోని గౌడ, శెట్టిబలిజ, శ్రీశైయన, పద్మశాలి తదితర కులాలకు స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. కూటమి నాయకులు ఆయన చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక బురద జల్లుతున్నారని విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిటీ చైర్మన్ తిరగట్టి దుర్గారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అయ్యిందని వివరించారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు గాలికి వదిలి ప్రతిపక్ష నాయకులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. విగ్రహాల ఏర్పాటు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజల అభివృద్ధిపై లేదని విమర్శించారు. 42 వార్డులో పార్కు అభివృద్ధికి రూ 20 లక్షల ఖర్చు చేశారని అయితే స్థానిక ప్రజలు పార్కు అభివృద్ధికి రూ 5 లక్షల కూడా ఖర్చు అవ్వని అంటున్నారని పేర్కొన్నారు. పార్కులో వాకింగ్ ట్రాక్ విడిచిపెట్టి వాకర్స్ లోపల నడుస్తున్నారని అన్నారు. పార్కు అభివృద్ధి మాటున కూటమి నాయకులు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీవర్స్ సెల్ అధ్యక్షులు నంద స్వామి, కొమోజు దుర్గారావు, టీకిమూడీ సూరిబాబు, దూలం ప్రసాద్, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కారు దగ్ధం

ప్రజా భూమి ముద్దనూరు

జమ్మలమడుగు ముద్దనూరు జాతీయ రహదారిలో బుధవారం ప్రమాదవశాత్తు కారు దగ్ధమైంది. కారు చోదకుడు తెలిపిన సమాచారం మేరకు కొండాపురం నుండి నంద్యాలకు వెళ్తున్నట్టు తెలిపాడు తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఎత్తులోట కట్ట సమీపంలోకి రాగానే కారు నుండి పగలు రావడంతో హుటాహుటిన కారు దిగినట్లు తెలిపారు, అనంతరం వారి బంధువులకు ఫోన్ చేసి సమాచారం తెలిపి



సాధ్యమైనంత వరకు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినట్లు పేర్కొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677